DATE: 16-07-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 93

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

శనివారం 16 జూలై, 2022



బాసర ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్
600 మందికి పైగా విద్యార్థులకు అస్వస్థత!

5లో



ఎంపీ అరవింద్ కాన్వాయ్ పై దాడి
ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని గ్రామస్తుల ఆగ్రహం

5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



# పోరాడుదాం

## పార్లమెంట్‌లో ఎండగట్టాల్సిందే

- బీజేపీ విధానాలపై సమరశంఖం పూరిద్దాం
- పార్లమెంటు వేదికగా గళం వినిపించేందుకు వ్యూహం
- సీఎంలు, జాతీయ నేతలతో కేసీఆర్ మంతనాలు
- మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్‌కు కేసీఆర్ ఫోన్
- టీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులతో నేడు సీఎం సమావేశం
- ఉభయ సభల్లో అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం



**హైదరాబాద్,జూలై15:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉభయ సభల్లో టీఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలపై తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ఆ పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశాయనున్నారు. టీఆర్ఎస్ పార్లమెంట్ (రాజ్యసభ, లోక్ సభ) సభ్యులతో శనివారం మధ్యాహ్నం 1 గంటకు ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇప్పటికే బీజేపీ సర్కార్‌పై ఆగ్రహంతో ఉన్న సీఎం కేసీఆర్ పార్లమెంట్‌లో

మిగతా 2లో..

## భారీ వర్షాలతో గోదావరి

# ఉగ్రరూపం

### సహాయకచర్యల్లో రంగంలోకి దిగిన ప్రభుత్వం

- ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం
- రంగంలోకి హెలికాప్టర్‌తో పాటు రెస్క్యూ టీమ్‌లు
- సహాయకచర్యలు వేగవంతం చేయండి
- సిఎస్‌కు సీఎం కేసీఆర్ ఆదేశం
- సీఎం కేసీఆర్ ఆదేశాలతో సీఎస్ సోమేశ్ చర్యలు

**హైదరాబాద్,జూలై15:** భారీ వర్షాలతో గోదావరి ఉగ్రరూపందాల్చి ప్రవహిస్తున్న ప్రకృతి విపత్తు నేపథ్యంలో ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆదేశాలతో ముంపు ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయక, రక్షణ చర్యలు చేపట్టింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు స్థానిక, మంత్రులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ప్రజలను రక్షించే చర్యల్లో భాగస్వాములవుతున్నారు. ఈ నేపథ్యంలో ఊహించని వరదలకు జలమయమవుతున్న లోతట్టు ప్రాంతాల్లో ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు కావాల్సిన ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బందిని, రిస్క్యూటీంలతో పాటు హెలీకాప్టర్లను అందుబాటులోకి తేవాలని సీఎం కేసీఆర్ ఇప్పటికే ఆదేశించారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉంటూ వరదల్లో చిక్కుకున్న వారిని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం కాపాడుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో భద్రాచలం లో క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఖమ్మం జిల్లా స్థానిక మంత్రి పువ్వాడ అజయ్ అభ్యర్థన మేరకు హెలీకాప్టర్‌ను అందుబాటులో ఉంచాలని సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ను ఆదేశించారు. దాంతో పాటు వరద బాధితులను రక్షించేందుకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉపయోగ పడే లైఫ్ జాకెట్లు, తదితర రక్షణ సామగ్రిని ఇప్పటికే తరలించారని, అదనంగా మరిన్నింటిని తరలించాలని సీఎం ఆదేశించారు. భద్రాచలం వద్ద గోదావరి ప్రమాదకర స్థాయికి చేరుకోవడం తో వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం

మిగతా 2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా

# కురుస్తున్న వర్షాలు

- మరో మూడ్రోజుల పాటు కొనసాగే అవకాశం
- పలు జిల్లాలపై అల్పపీడన ప్రభావం
- అప్రమత్తమైన అధికారులు
- జలాశయాలకు పోటెత్తిన వరద
- పొంగిపొరలుతున్న వాగులు, నదులు
- నీటమునిగిన వేలాది ఎకరాల పంట

**హైదరాబాద్,జూలై15:** అల్పపీడన ప్రభావం తెలంగాణ లో ఇంకా కొనసాగుతోంది. 24గంటలుగా వర్షాలు కాస్త తగ్గు ముఖం పట్టాయి. వరుణుడు శాంతించినా వరదలు వదలడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లోనే మరో మూడ్రోజుల పాటు రాష్ట్రంలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. నిన్నటి వరకు ప్రభావం చూపిన అల్పపీడనం శుక్రవారం ఒరిస్సా తీరంతో పాటు పరిసర ప్రాంతాల్లో అల్పపీడనంగా కొనసాగుతోందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. గురువారం 19డిగ్రీల నార్త్ వైపున ఉన్న

మిగతా 2లో..



## వృత్తిలో అంకితమై అసువులు బాసిన

# జర్నలిస్టు జమీర్

## సర్వత్రా విషాదం..

- మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా పరిషత్, మున్సిపాల్ ఛైర్మన్‌ల నిరంతర ప్రత్యక్ష పర్యవేక్షణ
- - నాలుగు రోజులుగా నిరీక్షణ
- ఎట్టకేలకు కారు..జర్నలిస్ట్ జమీర్ మృతదేహం లభ్యం



**జగిత్యాల, జులై 15 (ప్రజా మంటలు) :** ఆకాల వర్షాలతో కుర్రు అనే ద్వీపంపై చిక్కుకున్న బోర్నపెల్లి గ్రామస్థుల వార్త కవరేజ్ కోసం పోయిన ఎన్.టి.వి. వీడియో జర్నలిస్ట్ జమీర్ తాను వస్తున్న కారు వాగులో మంగళవారం రాత్రి 8 గంటల కాలంలో కొట్టుకొనిపోగా ఎట్టకేలకు అందరి నిరీక్షణలను పోగొడుతు శుక్రవారం ఉదయం

మిగతా 5లో..

# ప్రజానాడి






## 90కి పైగా స్థానాలు

# మావే

- మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్
- కేసీఆర్ ఎవరికీ బెదరడు.. లొంగడు
- వాపును చూసి కొందరు బలుపు అనుకుంటున్నారు
- మోదీ, ఈడీ.. బీజేపీ డబుల్ ఇంజిన్
- రాహుల్ సిరిసిల్లకు వచ్చి నేర్చుకోమనండి
- మీడియాతో ఇష్టాగోష్టిలో మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,జూలై15:** కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ నేతలు చేయిస్తున్న సర్వేలే ఈ విషయాన్ని చెబుతున్నాయన్నారు . టీఆర్ఎస్ గెలుస్తుందని ప్రత్య.ర్థులుకూడా ఒప్పుకుంటున్నారన్నారు. ఎనిమిదేండ్ల తర్వాత కూడా ప్రజల నుంచి మంచి స్పదం వస్తోందన్నారు. టీఆర్ఎస్ పార్టీకి 90కి పైగా స్థానాలు వస్తాయని తమ సర్వే

మిగతా 2లో..

# రిపోర్టర్ జమీర్ కుటుంబానికి అండగా ఉంటాం

- తాత్కాలిక సహాయంగా 1లక్ష విరాళం అందజేత
- ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ



**జగిత్యాల, జులై 15 (ప్రజా మంటలు) :** గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు న్యూస్ కవరేజీ కి వెళ్లి వరదల్లో చిక్కుకొని మరణించిన ఎన్టివి రిపోర్టర్ జమీరోద్దీన్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ఎల్ రమణ తో కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు.అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే చెరో 50 వేల చొప్పున వారి కుటుంబానికి

మిగతా 5లో..



# భారీ వర్షాలతో గోదావరి ఉగ్రరూపం

మొదటిపేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో చేపడుతున్న సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కూడా పాల్గొన్నారు. వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాకు ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి, రెస్క్యూ టీమ్‌లను తరలించారు. ఆ టీమ్ లను భద్రాచలం, కొత్తగూడెం పట్టణాల్లో ఉంచినట్లుయైతే, వరద సహాయక చర్యలు సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. వరద నీరు 80 అడుగులకు చేరినా పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని సీఎస్ సోమేశ్ కుమార్ ఆదేశించారు. ముంపునకు గురయ్యే గ్రామాలు, ప్రాంతాల్లోని ప్రజలను ఖాళీ చేయించి ప్రత్యేక పునరావాస శిబిరాలకు తరలించాలన్నారు. ఇప్పటికే భద్రాచలంలో 10 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ఆర్మీకి చెందిన 5 బృందాలు, సింగరేణి రెస్క్యూ టీమ్‌లు సిద్దంగా ఉన్నాయని ఆయన తెలిపారు. వరదల సమయంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చూడాలని ప్రధాన కార్యదర్శి పునరుద్ఘాటించారు. ఆస్తినష్టం జరగకుండా కూడా సమర్ధవంతమైన చర్యలు తీసుకోవాలి. అన్ని సహాయక శిబిరాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. రాత్రికి ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ ఐటీసీ భద్రాచలం వద్ద ఉంటుందని తెలిపారు. సహాయక చర్యలలో జిల్లా యంత్రాంగానికి తోడ్పాటుగా మరో నలుగురు సీనియర్ అధికారులను నియమించారు. ఇవాళ రాత్రికి 4 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు బోట్లు, బస్సులు, ట్రక్కులు కూడా భద్రాచలంనకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు, పర్యవేక్షించేందుకు పోలీసు ఉన్నతాధికారులకు కూడా బాధ్యతలు అప్పగించినట్లు డీజీపీ మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# పార్లమెంట్‌లో ఎండగట్టాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలతో చర్చించనున్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని సీఎం కేసీఆర్ ఎంపీలకు పిలుపివ్వనున్నారు. తెలంగాణకు అన్ని రంగాల్లో నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్లమెంటు వేదికగా ఉభయసభల్లో పోరాటానికి పూనుకోవాలని ఎంపీలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. కేంద్రం అనుసరిస్తున్న అసంబద్ధ వైఖరిపై సీఎం కేసీఆర్ ఇప్పటికే సమరశంఖం పూరించారు. కలిసివచ్చే అన్నిరాష్ట్రాల విపక్ష పార్టీలను సమన్వయం చేసుకుంటూ, ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతున్నారు. దేశంలో ప్రమాదంలో పడుతున్న ఫెడరల్, సెక్యులర్ ప్రజాస్వామిక విలువలను కాపాడాలనే తన ప్రయత్నాలకు సీఎం కేసీఆర్ మరింత పదును పెట్టనున్నారు. ఆర్థిక సంక్షోభంలోకి దేశాన్ని నెట్టివేస్తున్న కేంద్ర వైఖరిని తేటతెల్లం చేసేందుకు సీఎం కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. దీనిలో భాగంగా పార్లమెంటు సమావేశాలను వేదికగా చేసుకుని బీజేపీ కేంద్ర ప్రభుత్వ దమనీతిపై పోరాటం చేసేందుకు వ్యూహాలను రచిస్తున్నారు. బీజేపీ ప్రభుత్వ అప్రజాస్వామిక దమననీతిని తీవ్రంగా ఖండిస్తూ.. దేశవ్యాప్త నిరసనలతో కేంద్రం అసలు స్వరూపాన్ని బయటపెట్టేందుకు సీఎం కేసీఆర్ సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దేశంలోని పలు రాష్ట్రాల విపక్ష నేతలతో సీఎం కేసీఆర్ ఫోన్లో మంతనాలు జరుపుతున్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు పలువురు ముఖ్యమంత్రులతో సీఎం కేసీఆర్ మాట్లాడారు. అంతేకాకుండా పలువురు జాతీయ నేతలతో కూడా చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీతోపాటు.. ఢిల్లీ ముఖ్యమంత్రి అర్విండ్ కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సన్నిహితులతో, బీహార్ ఆర్జెడీ నేత తేజస్వీయాదవ్ తో, యుపీ ప్రతిపక్షనేత అఖిలేశ్ యాదవ్ తో, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సహా ఇతర జాతీయ విపక్ష నేతలతో స్వయంగా సీఎం కేసీఆర్ ఫోన్లో మాట్లాడారు. కేంద్రంపై ప్రజాస్వామిక పోరాటంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రతిపాదనలకు పలు రాష్ట్రాల విపక్ష పార్టీల ముఖ్యమంత్రులు, ప్రధాన ప్రతిపక్ష నేతలు సానుకూలంగా స్పందిస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

కేంద్రం మెడలువంచి దేశంలో ప్రజాస్వామిక విలువలను కాపాడే దిశగా అన్ని విపక్ష పార్టీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేందుకు కేసీఆర్ మంతనాలు సాగుతున్నాయని పేర్కొంటున్నాయి. అటు వరదల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు మంత్రులు అధికార యంత్రాంగానికి ఆదేశాలిస్తూనే.. ఇటు బీజేపీ అప్రజాస్వామిక విధానాల విపత్తునుంచి దేశాన్ని కాపాడేందుకు పార్లమెంట్ వేదికపై పోరాటానికి సీఎం సమాయత్తమవుతున్నారని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పార్లమెంటు సమావేశాల నేపథ్యంలో, ఉభయ సభల్లో టీఆర్ఎస్ అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేయనున్నారు సీఎం కేసీఆర్. టీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులతో నేడు మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రగతిభవన్‌లో సమావేశం కానున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోన్న టీఆర్ఎస్.. ఈసారి పార్లమెంట్ కేంద్రంగా గళం విన్పించే చాన్సుంది. విభజన సమస్యల పరిష్కారంతో పాటు.. నిత్యావసర ధరల పెరుగుదలనూ టీఆర్ఎస్ ఎంపీలు ప్రస్తావించే అవకాశముంది. ముఖ్యంగా తెలంగాణకు అన్ని రంగాల్లో నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తెలంగాణ ప్రజా వ్యతిరేక విధానాలను దనుమాడుతూ పార్లమెంటు ఉభయసభల్లో తీవ్ర నిరసనను ప్రకటిస్తూ, పార్లమెంటు వేదికగా పోరాటానికి పూనుకోవాలని టీఆర్ఎస్ ఎంపీలకు సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఆర్థికంగా క్రమశిక్షణను పాటిస్తూ అనతి కాలంలో అభివృద్ధి పథంలో పయనిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రోత్సహించాల్సింది పోయి, ఆర్థింకగా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేయాలని కేంద్రం కుటిల ప్రయత్నాలు చేస్తుండడం పట్ల తెలంగాణ ప్రజా ఆకాంక్షలను అడ్డం పడుతూ ఉభయ సభల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని ఎంపీలకు సీఎం కేసీఆర్ సూచించనున్నారు. వ్యవసాయం, సాగునీరు, తదితర వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక కార్యాచరణతో అనతికాలంలోనే అందరి అంచనాలను మించి, ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే ముందంజలో తెలంగాణ నిలిచింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రైతులు పండించిన ధాన్యాన్ని కొనకుండా, రైతులను మిల్లర్లను ప్రభుత్వాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల పై పోరాడాలని ఎంపీలకు, సీఎం పిలుపునివ్వనున్నారు. ఇక.. బ్రిటిష్ పాలనలో నిర్మించిన పార్లమెంట్ భవనంలో చివరి సమావేశాలు ఇవే. ఈనెల 18 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. డిసెంబరులో జరిగే శీతకాల సమావేశాలు నూతన సెంట్రల్ విస్తాలో జరుగుతాయని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

ఉపరితల ఆవర్తనం ఈస్ట్‌వెస్ట్ షీర్ జోన్ దిశగా శుక్రవారం బలహీనపడింది. ఈఅల్పపీడన ప్రభావం కారణంగా శుక్రవారం, శనివారం తెలంగాణ వ్యాప్తంగా తేలికపాటి నురి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆదివారం తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురిసే అవకాశం ఉన్నట్లుగా హెచ్చరించారు వాతావరణశాఖ అధికారులు. అంతే కాదు తెలంగాణలో పలుచోట్ల ఆదివారం భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లుగా హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకులు. ప్రకటించారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు అతిభారీ వర్షాల ముప్పు పొంచి ఉందని హెచ్చరించింది. ఐదు జిల్లాలకు వరద ముప్పు పొంచి ఉందని తెలిపింది. మరో మూడు రోజుల పాటు వర్షాల ప్రభావం ఉండడంతో.. మిగతా చోట్ల సైతం సాధారణం నుంచి వర్షాలు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలోని సుమారు 8జిల్లాల్లో వర్షప్రభావం ఉంటుందని పేర్కొన్న వాతావరణకేంద్రం రాజధాని నగరం హైదరాబాద్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లుగా ప్రకటించింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో ఎల్లో అలర్ట్ కొనసాగుతోంది. బల్దియా యంత్రాంగాన్ని జీహెచ్ఎంసీ కమిషనర్ అప్రమత్తం చేశారు. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువ ప్రాంతాల నుంచి జంట జలాశయాలకు వరద భారీగా చేరుతోంది. తెలంగాణకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలకు అతిభారీ వర్ష సూచన ఉందని తెలిపింది. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న వరదనీటితో గోదావరి నది పొంగి ప్రవహిస్తోంది. ప్రాణహిత, పెన్‌గంగా, వార్ధా నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లాలో గోదావరి ఉధృతి అంతకంతకు పెరుగుతోంది. భద్రాచలంలోనూ గోదావరి నీటి మట్టం పెరుగుతోంది. దీంతో భద్రాద్రికి రాకపోకలు బంద్ అయ్యాయి. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువలు, కాలువలు, వాగులు, వంకలన్నీ పొంగు పొర్లుతున్నాయి. ఇక మరోవైపు జిల్లా వ్యాప్తంగా వేలాది రైతులకు భారీ వర్షం కారణంగా తీవ్ర నష్టం వాటిల్లింది. కౌలుకు తీసుకొని ముందస్తు నాటిన రైతులు ఈ సారి మొదట్లోనే లక్షలు నష్టపోయారు. తొలకరి జల్లు సంబరాలు జరుపుకోవాలని అనుకున్న రైతులకు వరుణదేవుడు పట్టు పట్టినట్టుగా ఎకరాల్లో నష్టం ఉండొచ్చని అధికారులు అంచనా...ఇప్పటికే ముందస్తు తొలకరి ఆశలతో సంతోషపడి వ్యవసాయం మొదలుపెట్టిన రైతులకు ఈసారి కన్నీరే మిగిలింది. ఇక లోతట్టు ప్రాంతాల గురించి అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. భారీగా కురిసిన వర్షాలు, వరదల కారణంగా అనేక మంది రైతుల జీవితాలు ఆగం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల పంట పొలాలు నీట మునగ్గా, వందలాది పశువులు చనిపోయారు. అలాగే పదుల సంఖ్యల్లో గూళ్లను కోల్పోయారు పలువురు. జిల్లాలోని వీర్నపల్లి మండలం మద్దిమల్ల వద్ద గల అటవీ ప్రాంతంలోకి... గత రెండు రోజుల క్రితం ఆవులు మేతకు వెళ్లాయి. సుమారు ఆరుగురుకి చెందిన ఈ 110 ఆవులు గల్లంతయ్యాయి. అయితే వర్షం ఎక్కువగా ఉండడంతో.. అన్నదాతలు ఇంట్లోని ఉండి ఆవుల గురించి కుమిలిపోయారు. నిన్న సాయంత్రం నుంచి కాస్త వర్షం తగ్గుముఖం పట్టడంతో పశువులను వెతికేందుకు వెళ్లారు. అంతా కలిసి వెతుకుతుండగా... ఒకే చోటు



వారం రోజుల పాటు వర్షాలు కురవడంతో పొలాలన్నీ నామ రూపాలు లేకుండా ధ్వంసం అయ్యాయి. నాలుగు జిల్లాల పరిధిలో దాదాపు వేల ఎకరాల్లో పంట వర్షానికి నీట మునిగింది. జగిత్యాల సిరిసిల్ల లో ఈ బెడద ఎక్కువగా ఉంది పెద్దపల్లి జిల్లా లోని 126 గ్రామాల పరిధిలో పొలాలు నీటితో తడిసిపోయాయి. 659 ఎకరాల్లో ఇటీవలే నాట్లు వేయడంతో అవి కొట్టుకుపోయాయి. 4704 ఎకరాల్లో వేసిన పత్తి పంట పూర్తిగా నాశనమైంది . కేవలం కొత్త కరీంనగర్ జిల్లాలో ఆరు వేల ఎకరాల వరకు దెబ్బతిన్నట్లు అంచనా వేశారు అధికారులు. ఈ నష్టం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది . జగిత్యాల జిల్లాలోని 22972 35కు పైగా ఆవులు మృతి చెంది ఉండటం చూసి బావురుమన్నారు. ఇన్నాళ్లూ వాటి మీద ఆధారపడి బతికిన మా బతుకులు నాశనం అయిపోయాయంటూ కన్నీటి పర్యంతమయ్యారు. అయితే కొన్ని ఆవులు కొన ప్రాణాలతో దొరకగా.. మరికొన్ని మిగతా వాటి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. అయితే కొన ప్రాణాలతో ఉన్న ఆవుల్లో చాలా వరకు చనిపోయేలాగా కనిపిస్తున్నాయని యజమానులు చెబుతున్నారు. చలి, వర్షం దెబ్బలకు తట్టుకోలేకే అవి ప్రాణాలు కోల్పోయాయా లేక కలుషిత నీరు తాగి చనిపోయాయో తెలియడం లేదు. కానీ కన్న బిడ్డల్లా సాకిన తమ పశువులు జీవచ్ఛవాళ్లా పడి ఉండడం చూసిన యజమానులు మాత్రం దుఃఖాన్ని దిగమింగుకోలేక పోతున్నారు. వర్షం కారణంగా జీవనోపాధి కోల్పోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. వరదల ధాటికి జిల్లాలోని పలు ప్రాంతాలు పూర్తిగా నీటి మయం అయ్యాయి. వారం రోజుల పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు ప్రజలను నిండా ముంచాయి. వరద నీరు ఇళ్లలోకి వచ్చి చేరడంతో.. ఇంటిలోని ఆహార ధాన్యాలు, నిత్యావసరాలు తడిసిపోయాయి. సర్వం కోల్పయిన బాధితులు రోడ్డున పడ్డారు. వరద బాధితులను ఆదుకునేందుకు స్థానిక నేతలుగానీ, అధికారులుగానీ ముందుకు రాలేదు. వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రామగుండంలోని పలు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరద ముంపు నుంచి తట్టుకునేందుకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. గురువారం సాయంత్రం వర్షం తగ్గుముఖం పట్టగా తిరిగి ఇళ్లకు చేరుకున్న బాధితులు. వరద తెచ్చిన బురదను చూసి ఆవేదన చెందారు. ఇంటిలోని సామగ్రి, ఆహార ధాన్యాలు పూర్తిగా తడిసిపోయాయి. వరద మిగిల్చిన అవస్థను చూసి బాధితులు కన్నీటి పర్యంతం అయ్యారు. గోదావరిఖని, రామగుండం ఏరియా మొత్తం బురద మయం అయింది. దీంతో ప్రజలంతా శుద్ధి చేసేందుకు సిద్ధపడగా కరెంటు కోత విధించారు. ఇంటి పరిసరాలను శుభ్రం చేసేందుకు నీరు లేక ప్రజలు రోడ్లపైనే బైఠాయించారు. కనీసం మునిసిపల్ అధికారులు, సిబ్బంది కూడా పరిసరాల పరిశుభ్రతపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు అంటున్నారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలు కనీస తాగు నీరు కూడా లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. విద్యుత్ లేకపోగా, కనీసం మంచి నీరు సరఫరా కోసం అధికారులు గానీ, స్థానిక నేతలు గానీ చర్యలు తీసుకోలేదంటూ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం సాయంత్రం నుండి కరెంట్ లేదని, ఇంట్లో మోటర్ రావడం లేక, మున్సిపల్ పంపులు రాక, వంటవార్పుకు కూడా నీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. చుక్క నీరు లేక ముంపు ప్రాంతాల ప్రజలు రోడ్ల పై బైఠాయించారు. శుక్రవారం ఉదయం నుంచి వరద పూర్తిగా తగ్గినా, ఇళ్లలోకి చేరిన బురద, తడిసిన సామగ్రితో ఇబ్బందులు పడుతున్నారు. ఇంత ఇబ్బందుల్లో ఉన్న తమ పరిస్థితి గురించి తెలుసుకునేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇటుగా రాలేదని స్థానిక కాలనీ వాసులు కన్నీటి పర్యంతమయ్యారు. ఏ సమస్య వచ్చినా వెన్నంటి ఉంటామన్న నేతలు ఏమయ్యారంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు.

# ప్రికాషన్ డోస్ త్వరితగతిన పంపిణీ చేయండి

ప్రతి ఒక్కరికీ అందించేలా చర్యలు తీసుకోవాలి

కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ

వివిధ రాష్ట్రాల సిఎస్‌లతో వీడియో కాన్ఫరెన్స్

దేశవ్యాప్తంగా 75 రోజుల ఫ్రీ బూస్టర్‌డోస్ డ్రైవ్ ప్రారంభం

న్యూఢిల్లీ,జూలై15: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జెండా ,జల్ జీవన్ మిషన్, కోవిడ్ వ్యాక్సినేషన్ , నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన అంశాలపై శుక్రవారం ఢిల్లీ నుండి కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. త్వరలో ప్రధానమంత్రి అధ్యక్షతన జరగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన అంశాలపై సిఎస్ లతో సమీక్షించారు. తదుపరి ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా 75 రోజులపాటు నిర్వహించే కోవిడ్ ప్రికాషన్ డోస్ పంపిణీ కార్యక్రమంపై మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున అమలు చేసి 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ కోవిడ్ వ్యాక్సిన్ అందించేలా చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. గ్రామ పంచాయితీలు, మున్సిపల్ ప్రాంతాల్లో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని రాజీవ్ గౌబ సిఎస్ లకు చెప్పారు. అంతేగాక ప్రభుత్వ కోవిడ్ వ్యాక్సినేషన్ కేంద్రాలు ద్వారా వ్యాక్సిన్ అందించాలని, రైల్వే స్టేషన్లు,బస్సు స్టేషన్లు తదితర ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు,కళాశాలు,విశ్వవిద్యాలయాలు వంటి అన్ని విద్యా సంస్థలు తెరచి ఉంచేలా చూడాలని స్పష్టం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సిఎస్ లను కేబినెట్ కార్యదర్శి రాజీవ గౌబ ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ కు సంబంధించి 1000 కోట్ల రూ.లకు డిపిఆర్లు సిద్ధం చేసి అవసరమైన అన్ని అనుమతులు ఇచ్చామని ఈ నెలలో ఆ నిధులు కూడా విడుదల చేస్తామని కేబినెట్ కార్యదర్శికి ఏపీ సీఎస్ సమీర్ శర్మ వివరించారు. ఈ పథకం కింద 90 లక్షల 60 వేల గృహాలకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయనుండగా ఇప్పటికే 39 లక్షల ట్యాప్ లు ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. మరో 30 లక్షలకు చెందినవి టెండర్ల దశలో ఉన్నాయని చెప్పారు.కేంద్ర రాష్ట్ర వాటాలకు అనుగుణంగా బిల్లులు వచ్చిన వెంటనే తగిన నిధులు విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఉచితంగా బూస్టర్ డోస్ డ్రైవ్ దేశవ్యాప్తంగా ప్రారంభమైంది. 75 రోజుల పాటు అన్ని ప్రభుత్వ వ్యాక్సిన్ కేంద్రాల్లో ఉచితంగా టీకా వేయించుకోవచ్చు. 18-59 ఏళ్ల మధ్య వయసున్న వారెవరైనా సరే ఈ ప్రికాషన్ డోస్ తీసుకునేందుకు అర్హులు. అర్హులైనందరికీ ప్రికాషన్ డోస్‌లు అందించేందుకు ఈ డ్రైవ్ చేపట్టింది కేంద్ర ప్రభుత్వం. రెండో డోస్ తీసుకుని 6 నెలల దాటిన వారు ఈ డోస్ తీసుకోవచ్చు. కేంద్ర ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్ ఈ డ్రైవ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై వర్చువల్‌గా సమీక్ష జరిపారు. అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ "కోవిడ్ వ్యాక్సినేషన్ అమృత మహోత్సవ్" ను విజయవంతం చేయాలని ఆదేశించారు. జన్ అభియాన్‌లో భాగంగా వీలైనంత ఎక్కువ మందికి ఈ డ్రైవ్‌ను చేరువ చేయాలని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన వారిలో ప్రికాషన్ డోస్ తీసుకున్న వారి సంఖ్య 8%గానే ఉందని, ఈ డ్రైవ్ ద్వారా సంఖ్యను పెంచాలని సూచించారు. 60 ఏళ్లు పైబడిన వారిపైనా దృష్టి సారించాలని తెలిపారు. బూస్టర్ డోస్‌లు వృథా కాకుండా, సమయానికి అందరికీ అందే విధంగా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ఆరోగ్య శాఖ సూచించింది. ప్రభుత్వంతో పాటు, ప్రైవేట్ సెంటర్లలోనూ డోస్‌లు ఎక్స్‌పైర్ అయ్యేంత వరకూ ఉంచకుండా, సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేసింది. ఇక టీకాల కొరత రాకుండా, కేంద్రమే తయారీ సంస్థల నుంచి 75% మేర టీకాలను కొనుగోలు చేసి ప్రజలకు అందించనుంది. ఇన్నాళ్లు స్తబ్దుగానే ఉన్నా, ఈ మధ్య కాలంలో మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. పాజిటివిటీ రేటు కూడా పెరుగుతోంది. అందుకే ఈ డ్రైవ్‌ను ఏర్పాటు చేసింది కేంద్రం. బూస్టర్ డోస్‌లు తీసుకునే వారి సంఖ్యను పెంచాలన్నదే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశమని కేంద్రం వెల్లడించింది. దేశంలో 18-59 ఏళ్ల మధ్య ఉన్న వారి జనాభా 77 కోట్లుగా ఉంది. వీరిలో 1% మాత్రమే బూస్టర్ డోస్ తీసుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. 60 ఏళ్లకు పైబడిన 16 కోట్ల మంది జనాభాలో 26%, హెల్త్‌కేర్, ఫ్రంట్‌లైన్ వర్కర్లు కూడా బూస్టర్ డోస్ తీసుకోని జాబితాలో ఉన్నారు. భారత్‌లో దాదాపు చాలా మంది రెండో డోస్ తీసుకుని 9 నెలలు దాటిపోయింది. %×జవీ=% సహా పలు అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు...యాంటీబాడీస్ ఆర్నెల్లు మాత్రమే ఉంటాయని చెబుతున్నాయి. రెండు డోసులు తీసుకున్నా, బూస్టర్ డోస్ తీసుకోవటం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుందని స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు దేశంలో వరుసగా రెండో రోజూ కరోనా కేసుల సంఖ్య 20 వేలు దాటింది. కొత్తగా 20,038 కరోనా కేసులు నమోదయ్యాయి. 47 మంది మృతి చెందారు. తాజాగా 16,994 మంది కరోనా నుంచి కోలుకున్నారు. రికవరీ రేటు 98.49 శాతానికి చేరింది. మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసులు 0.31 శాతం ఉన్నాయి.



# 90కి పైగా స్థానాలు మావే

మొదటిపేజీ తరువాయి..

చెబుతుందని ...తమ ఒక్క పార్టీనే రాష్ట్రం మొత్తం ఉందన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన ఆయన పలు అంశాలపై తన ఆలోచనలు వివరించారు. కేసీఆర్ ఎవరికీ బెదరడు.. లొంగడు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. వాపును చూసి కొందరు బలుపు అనుకుంటున్నారు. బీజేపీ డబుల్ ఇంజిన్ మోదీ, ఈడీ అని ఎద్దేవా చేశారు. మంచి పనులతో మనసులు గెలవడం బీజేపీకి తెలియదు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిందన్నారు. సిరిసిల్లకు రాహుల్ వస్తే స్వాగతిస్తాం.. వచ్చి నేర్చుకోమనండి అని కేటీఆర్ సూచించారు. షెడ్యూల్ ప్రకారమే 2023లో ఎన్నికలు జరుగుతున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ వాళ్లు తేదీ ప్రకటిస్తే అసెంబ్లీ రద్దు చేస్తామని సీఎం చెప్పారు. కానీ బీజేపీ నుంచి స్పందన లేదన్నారు కేటీఆర్. అన్ని వ్యవస్థలతో పాటు ఈసీ కూడా కేంద్రం చేతిలో ఉందని ఆయన ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయని గుర్తు చేశారు. రైతులపై కేంద్రం కక్ష కట్టినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు ఇస్తామని స్పష్టం చేశారు. ధరణి సమస్యలను పరిష్కరిస్తామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణలో పలు సంస్థలు రోజుకో సర్వేను వెలువరిస్తున్న సందర్భంలో కేటీఆర్ తమ సర్వే గురించి చెప్పడం ఆసక్తి రేకెత్తిస్తోంది. తమకు 90 స్థానాలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారు. టీఆర్ఎస్‌కు ప్రస్తుతం ప్రశాంత్ కిషోర్ టీం సేవలు అందిస్తోంది. వారే సర్వేలు చేస్తున్నారు.



# మధ్యప్రదేశ్ బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

**బీజేపీ ఓట్ల కోసమే తాపత్రయపడుతోందని వ్యాఖ్య**

మైహర్,జూలై15: బీజేపీ ఇరుకునపడేలా సొంత పార్టీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించాడు. మధ్యప్రదేశ్ సీనియర్ బీజేపీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. బీజేపీకి ఇది ఊహించని షాక్ లా మారింది. బీజేపీ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని పార్టీ స్వలాభం కోసం వాడుకుంటున్నారని.. దీన్ని సహించలేకపోతున్నామంటూ బహిరంగ వ్యాఖ్యలు చేసి దుమారం రేపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార పార్టీ ఎమ్మెల్యే చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వం అధికారులను పార్టీ కోసం వాడుకొని అధికారంలోకి వస్తుందని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడంతో అధికార పార్టీకి షాక్ తగిలింది. ప్రతిపక్ష బీజేపీ దీన్ని అందిపుచ్చుకొని చెలరేగిపోయింది.

మధ్యప్రదేశ్ లోని మైహర్ (సత్నా) నియోజకవర్గ ఎమ్మెల్యే నారాయణన్ త్రిపాఠి తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా 'ఈ ప్రాంతంలోని పట్వారీ నుంచి టాప్ ర్యాంక్ ఆఫీసర్ దాకా అంతా పార్టీ కోసమే పనిచేస్తున్నారని.. బీజేపీ ఓట్ల కోసమే తాపత్రయపడుతోందని ఆరోపించారు. నేనూ బీజేపీ ఎమ్మెల్యేనని.. కానీ ఇలాంటి పరిస్థితి చూసి ఆవేదన చెందుతున్నానని వాపోయారు. ఈ దేశంలో ఒక ప్రభుత్వాన్ని రెండు నిమిషాల్లో పడగొడుతున్న నేపథ్యంలో చివరకు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని బీజేపీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితి మారాలని పిలుపునిచ్చాడు. ఎమ్మెల్యే నారాయణన్ త్రిపాఠి చేసిన వ్యాఖ్యలు మధ్యప్రదేశ్ రాజకీయాల్లో సంచలనమయ్యాయి. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ స్పందిస్తూ బీజేపీలో కనీసం ఒక్కరైనా నిజాలు చెబుతున్నారని.. ధైర్యం చేస్తున్నారని.. నారాయణన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు బీజేపీతో కలిసి ప్రజాస్వామ్యాన్ని చంపేస్తున్నారంటూ దిగ్విజయ్ సింగ్ ఆరోపించారు. మైహర్ నియోజకవర్గం నుంచి 2003లో త్రిపాఠి తొలిసారి సమాజ్ వాదీ పార్టీ నుంచి పోటీచేశాడు. 2013లో కాంగ్రెస్ నుంచి గెలిచాడు. 2016 ఉప ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచాడు. 2018లో మరోసారి బీజేపీ టికెట్ మీదే గెలిచాడు. 2019లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఓటేసి దుమారం రేపాడు. తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసి మరోసారి వార్తల్లో నిలిచాడు.

# దేశంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తా

కొలంబో,జూలై15:తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో శాంతి భద్రతలను పరిరక్షిస్తానని తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన రణిల్ విక్రమసింఘే తెలిపారు. అందుకు ఓ ప్రత్యేక కమిటీ నియమించానని, వారికి సర్వహక్కులు ఇస్తున్నట్లు కూడా చెప్పారు. మరోవైపు, కొత్త అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ చేపట్టేందుకు శ్రీలంక పార్లమెంటు.. శనివారం సమావేశం కానుందని స్పీకర్ అభయ్‌వర్ధన తెలిపారు. తీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న శ్రీలంకలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ప్రత్యేక కమిటీని నియమించానని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు రణిల్? విక్రమసింఘే తెలిపారు. ఈ కమిటీలో త్రివిధ దళాల కమాండర్లు, పోలీసు ఉన్నతాధికారులు, జవాన్లు ఉన్నారని, వారి సర్వ హక్కులు కల్పిసున్నట్లు చెప్పారు. తాత్కాలిక అధ్యక్షుడిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వచ్చే వారం జరగబోయే ఓటింగ్?లో ఎంపీలు పాల్గొని స్వతంత్రంగా అభిప్రాయాన్ని వ్యక్తపరచాలని కోరారు. అందుకు పూర్తి రక్షణ కల్పిస్తామని చెప్పారు. కార్యనిర్వాహక అధ్యక్షుడి కంటే పార్లమెంట్‌కే ఎక్కువ అధికారాలు ఉండేలా రాజ్యాంగ సవరణ చేస్తానని విక్రమ సింఘే హామీ ఇచ్చారు. ÷ూసత్గి÷జీనీజీ అసతిబతిబప్రమాణ స్వీకారం చేస్తున్న రణిల్ విక్రమసింఘే తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రమాణం చేశాక రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నాను. కొత్త ప్రెసిడెంట్‌ను పరిచయం చేసేటప్పుడు ఉపయోగించే హిజ్ ఎక్సలెన్సీ' అనే పదాన్ని నిషేధిస్తున్నాం. దాంతో పాటు అధ్యక్ష జెండాను రద్దు చేస్తున్నాం. నిరసనకారులు సృష్టించిన బీభత్సంలో 24 మంది జవాన్లు గాయపడ్డారు. వారిలో ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. పార్లమెంటు ఆవరణలో భద్రతా దళాలకు చెందిన రెండు బుల్లెట్లతో నిండి ఉన్న ఆయుధాలను సైతం నిరసనకారులు దొంగలించారని రణిల్ తెలిపారు.

## బాణాపురంలో మొక్కలు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పోకల జమున

**జనగామ జూలై 15 (ప్రజామంటలు):** హరితహారం కార్యక్రమం లో భాగంగా



జనగామ మున్సిపల్ చైర్మన్ పోకల జమున ఆధ్వర్యంలో 6 బాణా పురం విద్యా నగర్ కాలనీ ఎరియాలో ఇల్లు ఇల్లు తిరిగి మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి పూలు, పండ్లు, నీడను ఇచ్చే మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగాల కళ్యాణి, కమిషనర్ రవీందర్, బి. చంద్రమౌళి, బిక్షపతి, మెప్మా ఆర్.పి. లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాన మల్లయ్య మృతి

### నివాళులు అర్పించిన ప్రార్టీ శ్రేణులు

**జనగామ జూలై 15 (ప్రజామంటలు):** జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాన మల్లయ్య శుక్రవారం మృతి చెందారు.



వారి కుటుంబ సభ్యులతో ఫోన్ లో టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య పరామర్శించారు. అలాగే సాన మల్లయ్య మృతదేహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్ జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవుల్లపల్లి నారాయణ, చౌడరం ఎంపి టిసి సలేంద్ర శ్రీనివాస్, పసరమడ్ల కాంటెస్ట్ ఎంపిటిసి గుజ్జుల మధు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ గందమల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ కాంగ్రెస్ పార్టీ పరామర్శ:**
గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవుల్లపల్లి నారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్త కరుణాకర్ రెడ్డి, దూడల సిద్ధయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి గానిపాక మహేందర్, తాంద్ర కమలాకర్, ఆవుల రమణా, జినుకల రాజు, పసరమడ్ల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాగని కృష్ణా, సుధగాని ఆంజనేయులు, కుర్రేముల రవికుమార్, కుర్రేముల సిద్దులు,గుజ్జుల మధు, మిద్దేపక మధు, మిద్దేపక గట్టయ్య, కడారు శ్రీనివాస్, భుగారి లింగయ్య, దూడల తిరుపతి, రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



ధర్మపురి వరద ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించి, వారి తల్లి స్మృతి నేపథ్యంలో 250 బ్లాంకెట్లు బాధితులకు పంపిణీ చేసిన బి.జె.పి. స్టేట్ లీడర్ డి. రాంసుధాకర్ రావు

## పురాణిపేట శివాంజనేయ ఆలయం నుండి భద్రకాళి బోనాలు

**జగిత్యాల జూలై 15 (ప్రజామంటలు):** ఆషాడ మాసం జగిత్యాల పట్టణ పురాణిపేట శివాంజనేయ ఆలయం నుండి భద్రకాలి బోనాలు నిర్వహించారు. ఇట్టి బోనాలు గత



పన్నెండు సంవత్సరాలుగా ప్రతి ఆషాడ మాసంలో నిర్వహిస్తున్నామని, ఈసారి ఇది పదమూడవ బోనం అని నిర్వాహకులు తెలిపారు. ఇట్టి బోనాలకు అమ్మవారికి ఓడిబియ్యాన్ని అమ్మవారి ప్రసాదంగా ఈ ఆషాడమాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురాణి పేట ఆలయం నుండి మహిళలు భక్తి శ్రద్ధలతో పురవీధుల గుండా అమ్మవారి బోనాలు ఎత్తుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. శుక్రవారం వరుణుడు కరుణిచినదుకు అమ్మవారి కృపాకటాక్షాలు నిదర్శనమని ఆనందం వ్యక్తం చేశారు.

# గాంధీలో మంకీపాక్స్ టెస్టులు

- పుణే వైరాలజీ ల్యాబ్? నుంచి టెస్టింగ్? కిట్లు
- కిట్లు రాగానే ట్రయల్? రన్స్? షురూ..
- డీఎంహెచ్?వోలకు డీహెచ్? ఉత్తర్వులు

**సికింద్రాబాద్?, జులై 15 ( ప్రజా మంటలు) :** గాంధీ మెడికల్ కాలేజీ వైరాలజీ ల్యాబ్‌లో మంకీపాక్స్ నిర్ధారణ పరీక్షలు మరో రెండు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయి. పూణేలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్ నుంచి నిర్ధారణ కిట్లు ప్రత్యేక మార్గంలో గాంధీకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం అమెరికా సహా ప్రపంచ దేశాలను వణికిస్తున్న మంకీపాక్స్ పాజిటివ్ కేసు దేశంలో మొదటిసారిగా కేరళలో నమోదైన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం మరింత అప్రమత్తమై పలు రాష్ట్రాల్లో ఎక్కడికక్కడ మంకీపాక్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది.




ఈనేపథ్యంలో ఈ వ్యాధి లక్షణాలు, టెస్టింగ్?, ఐసోలేషన్? తదితర అంశాలపై అన్ని జిల్లాల డీఎంహెచ్?వోలకు పబ్లిక్? హెల్త్? డైరెక్టర్? డాక్టర్? శ్రీనివాసరావు శుక్రవారం గైడ్?లైన్స్? జారీ చేశారు. క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది అందరికీ మంకీ పాక్స్? లక్షణాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎవరికైనా లక్షణాలు ఉంటే వారిని వెంటనే ఐసోలేషన్? చేసి, వారి నుంచి శాంపిల్స్? ను సేకరించి గాంధీ వైరాలజీ ల్యాబ్?కు టెస్టింగ్ కోసం పంపించాలని ఆదేశించారు. టెస్ట్? రిజల్ట్స్? వచ్చే వరకు సదరు వ్యక్తితో పాటు ఆయనతో కాంటాక్ట్ అయిన వారిని ఐసోలేషన్? లోనే ఉంచాలని సూచించారు.

**మంకీ పాక్స్? లక్షణాలు ఇవి:**
మంకీ పాక్స్? సోకినట్లయితే తట్టు(మీజెల్స్?) వచ్చిన వారి శరీరంపై వచ్చినట్లుగానే మచ్చలు ఏర్పడుతాయన్నారు. ఈ క్రమంలో మీజెల్స్? సర్వైలెన్స్? ను కూడ సీరియస్?గా చేయాలని గైడ్? లైన్స్? లో పేర్కొన్నారు. విదేశాల నుంచి వచ్చిన వారిపై నిఘా ఉంచాలని, వారు మంకీపాక్స్? కేసులు నమోదైన దేశాలనుంచి వచ్చినట్లయితే మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మంకీ పాక్స్? సోకితే మెడ, ఇతర శరీల బాగాల్లో వాపు రావడం, జ్వరం, తలనొప్పి, బాడీ పెయిన్స్?, అలసట, శరీరంపై ఎర్రటి దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**గాంధీ వైరాలజీ ల్యాబ్ లో ఏర్పాట్లు:**
మంకీపాక్స్ నిర్ధారణ కిట్లను పూనే వైరాలజీ ల్యాబ్ పంపించిందని, అవి సోమవారం నాటికి గాంధీకి చేరుకుంటాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ రాజారావు స్పష్టం చేశారు. అనుమానితుల రక్తం, త్రోట్‌స్వాబ్, చర్మంపై ఉన్న నీటిబుగ్గలు నుంచి మూడు విధాలుగా శాంపిల్స్ సేకరించి, నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. మొదటి రెండు రోజులు ట్రైల్‌రన్ నిర్వహించి, అనుమానితుల నుంచి సేకరించిన శాంపిల్స్, టెస్ట్ నివేదికలను పూణే వైరాలజీ ల్యాబ్‌కు పంపి మరోమారు సరిపోల్చుకుంటామన్నారు. గాంధీ వైరాలజీ ల్యాబ్‌లో టెస్ట్‌లు నిర్వహించేందుకు నిపుణులైన వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. మంకీఫాక్స్ వైరస్‌పై భయాందోళనలకు గురికావద్దన్నారు.

**గాంధీలో కోవిడ్ కేసులు 18:**
గాంధీ కోవిడ్ వార్డులో శుక్రవారం సాయంత్రం వరకు 18 మంది కరోన పాజిటివ్ బాధితులున్నారని, వీరికి తగిన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలంతా మరింత అప్రమత్తం గా ఉండాలని గాంధీ సూపరింటెండెంట్ రాజారావు సూచించారు.

# హుస్నాబాద్ లో ఎస్సీ బాలుర కళాశాల

- వసతి గృహాన్ని ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే కి వినతి

**హుస్నాబాద్ జూలై 15 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో కళాశాల లో చదువుతున్న ఎస్సీ బాలుర విద్యార్థులకు కళాశాల వసతి గృహం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, అది దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ కు ఒక బాలుర కళాశాల వసతి గృహం మంజూరు చేపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జేరిపోతుల జనార్ధన్ హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీశ్ కుమార్ ను కోరారు. శుక్రవారం ఎమ్మెల్యేకి హాస్టల్ మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు 13 ఉన్నాయని, ఆ కళాశాలల్లో దాదాపు 400 మంది ఎస్సీ బాలుర విద్యార్థులు వివిధ మండలాల నుండి హుస్నాబాద్ వచ్చి చదువుకుంటున్నారని,వారు హుస్నాబాద్ లోనే హాస్టల్ ఉండి చదువుకుందామనుకుంటే హాస్టల్ వసతి లేదని ఆయన అన్నారు. ఎస్టీ, బీసీ హాస్టళ్లలో ఉందామనుకుంటే కోటా కొంత మేరకే ఉంటుందని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి వస్తున్నారని కాబట్టి వాళ్ళను దృష్టిలో ఉంచుకుని వసతి గృహం మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ.... హాస్టల్ తీసుకురా వాడా నికి ప్రయత్నం చేస్తానని, మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని జనార్ధన్ తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు కొంకటి ప్రశాంత్ ఉన్నారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయానికి

# "మరో రెండు సింహ ద్వారాలు"

- ప్రారంభించిన మంత్రి తలసాని

**సికింద్రాబాద్ 15 జూలై (ప్రజామంటలు):** సికింద్రాబాద్ లో గల చారిత్రాత్మక మైన శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయ రెండు ముఖ ద్వారాలను (ఆర్చీలు) శుక్రవారం పండుగ వాతావరణంలో ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యక్తిగత నిధులు 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ముఖ ద్వారాలను హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, కార్మిక ఉపాధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, పలువురు కార్పొరేషన్ చైర్మన్ లు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ ల తో కలిసి ప్రారంభించారు. ఓల్డ్ రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఎదురుగా సుభాష్ రోడ్డు నుండి అమ్మవారి ఆలయానికి వచ్చే రోడ్డు లో నిర్మించిన ఆర్చీని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన డ్యాన్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. అక్కడి నుండి పోతురాజుల నృత్యాలు, మహిళలు బోనాలతో, ఇతర వేషధారణ లతో కళాకారుల ప్రదర్శనలు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. అనంతరం బాటా వద్ద నిర్మించిన ఆర్చీ వద్దకు చేరుకొని మరో ఆర్చీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ సతీమణి స్వర్ణ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, రావుల శ్రీధర్ రెడ్డి, గజ్జెల నగేష్, మేడె రాజీవ్ సాగర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే లు కాలేరు వెంకటేష్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, దానం నాగేందర్, పలువురు కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

**17, 18 న జరుగనున్న జాతరకు ఏర్పాట్లు సర్వం సిద్ధం:**
ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు జరుగనున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జాతర పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ సర్వం ఏర్పాట్లు సిద్ధం చేసింది.



జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు సత్వరం అమ్మవారి దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు, బోనాలు సమర్పించే మహిళా భక్తులకు మరో క్యూ లైన్ కూడా ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా శుక్రవారం వందలాది మంది భక్తులు ముఖ్యంగా మహిళలుబోనాలతో శాఖలతో ముందస్తు దర్శనం చేసుకున్నారు.

## సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త,

# "కటుకం గణేష్" జాతీయ పురస్కారానికి ఎంపిక



**కోరుట్ల జూలై 15 (ప్రజామంటలు):** తెలుగు వెలుగు సాహితీ వేదిక, స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నిర్వహణలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న మహానంది జాతీయ పురస్కారం-2022 గాను జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధాన కర్త కటుకం గణేష్ గత 15 సంవత్సరాల నుండి రక్తదాన విభాగంలో విశేష కృషి చేసినందుకు కటుకం గణేష్ ను ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక, స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, కో-చైర్మన్ జొన్నగోని యాదగిరి గౌడ్ లు తెలిపారు. ఈనెల 17వ తేదీ ఆదివారం వేములవాడలో నంది అవార్డు పురస్కారం ఇస్తున్నట్లు వారు తెలిపారు. నంది అవార్డుకు ఎంపిక చేసిన తెలుగు వెలుగు సాహితీ వేదిక, స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ కి కో-చైర్మన్ యాదగిరి గౌడ్ కి అవార్డు అందుకుంటున్న కటుకం గణేష్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించిన కార్పొరేటర్ సుచిత్ర

**సికింద్రాబాద్ 15 జూలై (ప్రజామంటలు):** సికింద్రాబాద్ రామ్ గోపాల్ పేట డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చీర సుచిత్ర శ్రీకాంత్ బోనమెత్తుకుని



డోలు వాయిద్యాలతో శుక్రవారం శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి సమర్పించారు. తన డివిజన్ పరిధిలో ఉన్న చారిత్రాత్మక మైన శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం లో పెద్ద ఎత్తున అనుచరులతో కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్ బోనం తలపై పెట్టుకొని ఆలయానికి చేరుకుని ఆదాయంలో శ్రీ మాతాంగేశ్వరీ అమ్మవారికి బోనం నైవేద్యం పెట్టారు. ఒగ్గు కళాకారుల బృందం తో డోలు వాయిద్యాల మధ్య కళాశాలు నృత్యం చేస్తూ ఊరేగింపు గా ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు, సీనియర్ బీజేపీ నేత చీర సత్యనారాయణ ఎలియాస్ శ్రీకాంత్ బీజేపీ శ్రేణులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అనంతపురంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు చేయబోతున్న జన జాగృతి యాత్ర (పాదయాత్ర) కు ముఖ్య అతిథిగా విచ్చేసి బీజేపీ జండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షులు సోమువీర్రాజు



విదేశి పర్యటన ముగించుకొని జనగామ కు విచ్చేసిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని కలిసి అంబేద్కర్ చిత్ర పటాన్ని బహుకరిచిన జనగామ దళిత నాయకులు తిప్పారపు విజయ్ కుమార్, గిరిమల్లె రాజు, పార్నంది వెంకటస్వామి, జేరి పోతుల పరశురాములు, మల్లిగారి రాజు, కన్నారపు పరుశరాములు, ఉడుగుల నర్సింహులు, మామిడి లాజర్, తాళ్లపల్లి సురేష్.



కరీంనగర్ లోని శాతవాహన పార్మా సైన్స్ కళాశాలలో హరితహారంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నగర వాటికను సందర్శించి మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, పాల్గొన్న కార్పొరేటర్లు.



వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి ని గురువారం కమిషనరేట్ కార్యాలయములో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన జీ. శ్రీనివాస్

# మానవ తప్పిదాల వల్లే విపత్తులు !

మానవ తప్పిదాలపై ప్రకృతి ప్రకోపం చూపిస్తూ హెచ్చరికలు చేస్తున్నా..ప్రజలుగా మనం,పాలకులు కళ్లు తెరవడం లేదు. ఈ పూటగడిస్తూ చాలు అన్న ధోరణిలో ప్రజలు..ఈ ఐదేళ్లు అధికారంలో ఉంటే..మరో ఐదేళ్లు చూసుకుందామన్న ధోరణిలో పాలకపక్షాలు ఉంటున్నాయి. ఇష్టం వచ్చినట్లుగా తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రకృతి ఆగ్రహానికి గురవుతున్నాం. అయినా కళ్లు తెరవడం లేదు. ఆత్మపరిశీలన చేసుకోవడం లేదు. తప్పిదాలను సరిదిద్దుకోవడం లేదు. తాజాగా గోదావరి ఉగ్రరూపంలో మరోమారు ప్రకృతి మనలను హెచ్చిరించింది. ఇది రాత్రికి రాత్రే జరిగిన విఘాతం కాదు. ఏళ్లుగా పాలకులు ముందదు చూపు లేకుండా తీసుకున్న నిర్ణయాలకు ప్రజల స్వార్థం తోడయ్యింది. దీంతో చెరువుల మాయయం అయ్యాయి. కాలువుల మాయం అయ్యాయి. నదీపరివాహక ప్రాంతాలు మాయమయ్యాయి. ఇలా అందరి కర్ణుడి చావుకు కారణం అనేకులు అన్న చందంగా మనం ఇప్పుడు ప్రకృతి విపత్తులకు విలవిల్లాడుతున్నాం. గోదావరి ప్రారంభం అయ్యే బాసర నుంచి ధవళేశ్వరం వరకు తెలుగు రాష్ట్రాల్లో అల్లకల్లోం సాగింది. ఉగ్రగోదావరి ఎలా ఉంటుందో చూసాం. ఊర్లన్నీ చెరువలయ్యాయి. లంక గ్రామాలు విలవిల్లా డాయి. దీనికంతటికీ మనమే కారణం. నదీ పరివాహక ప్రాంతాలను ఆక్రమించి గ్రామాలను కట్టుకోవడం, అడ్డదిడ్డంగా ఇళ్లు నిర్మించడం వంటివి మన తప్పిదాలకు సజీవ సాక్ష్యాలు. అలాగే గొలుసుకట్టు చెరవులను మింగి ఇళ్లు నిర్మించుకోవడం కూడా మనం చేసిన తప్పిదాల్లో భాగమే. గ్రామాల్లో గతంలో ఎంతగా వర్షం వచ్చినా ఇలా బీభత్సం జరిగిన దాఖాలాలు లేవు. నీరు దిగువకు పోయేలా మన పూర్వీకులు అద్భుతమైన గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. నదులకు ఇష్టం వచ్చినట్లు గండ్లు పెట్టలేదు. అందుకే ఎడతెరిపిలేకుండా కురిసిన వానలకు గోదావరి కన్నెర్ర చేసింది. ఉభయ తెలుగు రాష్ట్రాలను గోదావరి వరద వణికించింది. ఎగువన మహారాష్ట్ర నుంచి కింద ఆంధ్రా వరకు ఉప్పొంగి ప్రవహిస్తూ ఊళ్లకు ఊళ్లను నీట ముంచేసింది. నిర్మల్, మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, భద్రాచలం జిల్లాల్లో గోదావరి, ఉప నదుల బీభత్సంతో జన జీవనం అతలాకుతలమైంది. చాలాచోట్ల రోడ్లపై వరద నీరు ప్రవహిస్తూ మనకు దారిలేకుండా చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యేలా చేసింది. జూలై నెలలోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడం చరిత్రలోనే తొలిసారి కాగా.. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఏకంగా 13 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. దానికి ప్రాణహిత, ఇతర ఉప నదులు, వాగుల నీరుకలిసి.. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ ప్రాజెక్టులు సముద్రాన్ని తలపించాయి. ఎల్లంపల్లి నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతాలు జలమయం అయ్యాయి. అన్నారం, కన్నెపల్లి పంపుహౌస్‌లు నీట మునిగాయి. ముంపు ప్రాంతాల నుంచి 19 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు అధికారులు వెల్లడించారు. గోదావరి పరీవాహక ప్రాంతమంతటా రెడ్ అలర్ట్ ప్రకటించాల్సి వచ్చింది. ఇకపోతే ఏపిలో ఉభయగోదావరి జిల్లాలు అతలా కుతలం అయ్యాయి. విలీన మండలాలు నీట మునిగాయి. పోలవరం వద్ద వరదగోదావరి ఉప్పెనలా వచ్చింది. గోదావరి మహోగ్ర రూపంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్, పలిమెల మండలాల్లో 25 గ్రామాలు పూర్తిగా జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాళేశ్వరం వద్ద నీటిమట్టం 16.80 మీటర్ల ఎత్తుకు చేరడంతో.. పుష్కర ఘాట్లు మునిగిపోయి సంగమేశ్వర ఆలయం దాకా నీరు వచ్చింది. ముంపు ప్రాంతాల వారిని బోట్లలో బయటికి



తీసుకుని రావాల్సి వచ్చింది. వస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గోదావరి వరద పోటెత్తడంతో చర్ల, దుమ్ము గూడెం, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల్లో చాలాచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గోదావరిలో ఇన్‌టేక్ వెల్స్ మునిగిపోవడంతో మంచి నీటి సరఫరా కూడా లేకుండా పోయింది. వరద ప్రమాదం నేపథ్యంలో ప్రజల కదలికలపై అధికారులు ఆంక్షలు విధించారు. భద్రాచలం పట్టణంతోపాటు బూర్గంపాడు మండలంలో గురువారం మధ్యాహ్నం నుంచి 144 సెక్షన్‌ను అమల్లోకి తెచ్చారు. అత్యవసరమైతేనే తప్ప ఎవరూ ఇళ్లలోంచి బయటికి రావొద్దని హెచ్చరించారు. చర్ల దుమ్ముగూడెం భద్రాచలం, బూర్గంపాడు సారపాక దారిలో చాలా చోట్ల గోదావరి వరద రోడ్లపైకి చేరి.. రాకపోకలు నిలిచిపోయాయి. గోదావరి దిగువన పోటెత్తుతుంటే జనం బిక్కుబిక్కుమంటూ ఉండి పోయారు. ప్రభుత్వాలు కూడా అప్పటికప్పుడు ఏమీ చేయలేని దుస్థితి ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పొరేషన్, మంథని మున్సిపాలిటీ జలమయం కాగా.. గోదావరి పరీవాహక గ్రామాలు నీటమునిగాయి. బాధితులను పునరావాస శిబిరాలకు తరలించారు. గోదావరిఖని వద్ద బ్రిడ్జి నీట మునగడంతో మంచిర్యాల–పెద్దపల్లి మధ్య రాకపోకలు నిలిపివేశారు. మంథని పట్టణం మీదుగా ప్రవహించి గోదావరిలో కలిసే బొక్కలవాగులో వరద వెనక్కి తన్నడంతో మంథని పట్టణంలోని చాలా భాగం జలమయమైంది. చివరిసారిగా 1986లో భద్రాచలం వద్ద 76 అడుగుల ఎత్తుతో అత్యంత భారీ వరద వచ్చింది. ఆ సమయంలో భద్రాచలంతోపాటు చుట్టుపక్కల గ్రామాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. గోదావరిపై భద్రాచలం– సారపాక వంతెనపై రాకపోకలను నిలిపివేశారు. మళ్లీ సుమారు 36 ఏళ్ల తర్వాత ఇప్పుడు మరోసారి ఆ వంతెనపై రాకపోకలు ఆగిపోయాయి. ఎగువన మేడిగడ్డ నుంచి వస్తున్న వరదతో భద్రాచలం వద్ద గోదావరి మట్టం పెరిగింది. దానికితోడు శబరి ఎగువ ప్రాంతంలో వర్షాలతో ఆ వరద కూడా వచ్చే అవకాశం ఉందని అధికారుల అంచనా వేశారు. గోదావరి తీర ప్రాంతాలను ముంచెత్తుతూ భద్రాచలం పట్టణాన్ని చుట్టుము ట్టింది. రహదారులను ముంచేస్తూ ఇళ్ల దాకా వరద పోటెత్తింది. పట్టణానికి తూర్పున కూనవరం రోడ్డు, పశ్చిమాన చర్ల రహదారిపైకి నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలం పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఏజెన్సీ, ముంపుప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తమైంది. ప్రజలు ఎప్పుడేం అవుతుందోనన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ గడుపు తున్నారు. వరద అంచనాతో ఏర్పాటు చేసిన పలు పునరావాస కేంద్రాల్లోకీ వరద నీరు చేరుకుంది. దీంతో అప్పటికప్పుడు కొత్త కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలను తరలించారు. ఇది ఇప్పట్లో ఆగిపోదు. దీంతో పాలకులు పాఠాలు నేర్వాలి. వరదలు ఉధృతంగా వస్తే అన్న కోణంలో ఆలోచన చేయాలి. ఆక్రమిత ప్రాంతాలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలి. కాలువలు సాఫీగా వెళ్లడానికి ఏర్పాట్లు చేయాలి. అప్పుడే విపత్తులను తట్టుకోగలం.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# నిర్లక్ష్య ఖరీదు

నందగోకులం అందమైన పల్లెటూరు. ఎక్కువ మంది వ్యవసాయం చేసేవారు. ఒకరికొకరు సహాయం చేసుకుంటూ, అందరూ కలిసి మెలిసి ఉండే వారు .వరి కోతలు పూర్తిచేసి, ధాన్యాన్ని రోడ్ల పైన కుప్పలుగా పోసి ఆర పెడుతున్నారు. ప్రధాన రహదారి పై ఎక్కడ చూసినా వరిధాన్యం కనిపిస్తూ ఉంది. రోడ్డుపైన వాహనాలు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉండేది. ఎవరూ పట్టించుకునే వారు కాదు. ఉదయం నుండి సాయంకాలం వరకు ఆరబోసి ,రాత్రివేళల్లో కుప్పలుగా పోసి, ధాన్యపు కుప్పలపై సంచులను కప్పి తమ, తమ ఇళ్లకు వెళ్లిపోయే వారు.

సూర్య తేజ కు పాతికేళ్ళ వయసు. ఇటీవలే కొత్తగా పెళ్లి చేసుకున్నాడు. దీపావళి పండుగకు అత్తవారింటికి వెళ్ళి సరదాగా రెండు రోజులు గడిపి, తిరిగి తన సొంత ఊరికి రాత్రిపూట ద్వి చక్ర వాహనం పై బయలుదేరాడు. ఎంతో ఆనందంగా బయలుదేరిన సూర్య తేజ ఇంకో పది నిమిషాల్లో ఇంటికి చేరుకుంటానని చరవాణి ద్వారా తన తల్లిదండ్రులకు తెలియజేశాడు .ఇంతలోనే అనుకోని ఉపద్రవం ముంచుకు వచ్చింది. రోడ్డుపైన కుప్పలుగా పోసిన ధాన్యాన్ని సరిగ్గా చూసుకోక తన ద్వి చక్ర వాహనం ధాన్యం కుప్పల పైకి దూసుకొచ్చింది. ఫలితంగా సూర్యతేజ స్పృహ తప్పి కింద పడిపోయాడు. తలకు బలమైన గాయాలు తగిలాయి.

రోడ్డు మీద అపస్మారక స్థితిలో ఉన్న సూర్య తేజ ను చూసి అక్కడున్న ప్రజలు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఎన్నో రకాల ప్రయత్నాలు చేసిన సూర్యతేజ లో ఎలాంటి మార్పు రాలేదు. భార్య, తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తాము ఏమి చేయలేని పరిస్థితి అని వైద్యులు తేల్చి



చెప్పారు. ఇంటికి తీసుకెళ్లామని సలహా ఇచ్చారు.

అచేతనంగా పడి ఉన్న సూర్యతేజ కు భార్య, తల్లిదండ్రులు ప్రతిరోజు ఎన్నో సపర్యలు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. మందులు వేసినా ఫలితం లేదు .చివరికి అతని మెదడు పని చేయడం తగ్గిపోయి, పూర్తిగా అన్ని మర్చిపోయి చిన్నపిల్లాడిలా మారిపోతాడు . అతని పరిస్థితి ఆ కుటుంబాన్ని ఎంతో కుంగదీసింది. రోడ్డుమీద ఉన్న ధాన్యపు కుప్పల వల్లే తమ కొడుకు అచేతన స్థితిలో ఉన్నడని ఇకపై , ఆలాంటి ప్రమాదాలు జరగకూడదని రోడ్డుమీద ఎవరు ధాన్యాన్ని ఆర పెట్టకూడదని గ్రామస్తులను సూర్య తేజ తల్లిదండ్రులు వేడుకున్నారు. గ్రామస్తులందరూ సరేనని ధాన్యాన్ని రోడ్డు మీద ఆర బెట్టడం మానేశారు.

నీతి : రోడ్డు మీద ధాన్యం కుప్పలు వద్దుబి విలువైన జీవితం ముద్దు

యాడవరం చంద్రకాంత్ గౌడ్
సిద్దిపేట
9441762105

# సైన్య ఆధునీకరణలో కృష్ణారావుది చెరగని ముద్ర

### జూలై 16... జయంతి

జనరల్ కృష్ణారావు భారత ప్రసిద్ధ సైనిక అధికారులలో ఒకరు. ఆయన దూరదృష్టి గలవారు. 1971లో పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో పాల్గొని అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. బంగ్లాదేశ్ విముక్తి సమయంలో ఆయన చేసిన సేవలు అసమానాలు. 1980 దశక ప్రారంభంలో భారత సైన్యాన్ని ఆధునీకరించడం ప్రారంభించారు. ఒక తరం సైనికులను ప్రేరేపించారు.

జనరల్ కె.వి. కృష్ణారావుగా ఖ్యాతి నందిన కొటికల పూడి వెంకట కృష్ణారావు, జూలై 16 1923న విజయవాడలో కె.ఎస్. నారాయణ రావు, లక్ష్మీరావు దంపతులకు జన్మించారు. ఆయన ఆగష్టు 9, 1942 న ఇండియన్ ఆర్మీలో చేరారు. 1947 లో విభజన వరకు, యువ అధికారిగా ఉన్నపుడే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్, బెలూచిస్తాన్ లలో ఆయన పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌లలో విధులు నిర్వర్తించారు. భారత సైనిక దళాల మాజీ ఛీఫ్ అయ్యాక, జమ్మూ కాశ్మీర్, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసారు. ఆయన జమ్మూ కాశ్మీరు గవర్నరుగా మొదటిసారి 1989 జూలై 11 నుండి 1990 జనవరి 19, రెండవసారి 1993 మార్చి 13 నుండి 1998 మే 2 వరకు పనిచేసి చెరగని ముద్ర వేశారు. 1947 లో విభజన వరకు విస్తృతమైన పంజాబ్ అవాంతరాల సమయంలో, తూర్పు మరియు పశ్చిమ పంజాబ్ లలో పనిచేశారు.

1947 – 48లో జరిగిన భారత్–పాక్ యుద్ధంలో పాల్గొన్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపక శిక్షకులలో కృష్ణారావు ఒకరు. 1949 – 51 మధ్య ఆయన డిఫెన్స్ అకాడమీలో పని చేశారు. 1965 – 66లో లడఖ్‌లో ఒక దళానికి, 1969 – 70లో జమ్మూ ప్రాంతంలో ఇన్‌ఫాంట్రీ విభాగానికి కమాండర్‌గా వ్యవహరించారు. 1970 – 72 మధ్య నాగాలాండ్, మణిపూర్‌లలో తిరుగుబాట్ల అణచివేత దళాలకు నేతృత్వం వహించారు.

1971 యుద్ధంలో రావు అందించిన సహకారం, దేశం యొక్క ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండి పోతుంది. ఆ కాలంలో, ఆయన విభాగం 1971లో భారత – పాకిస్తాన్ యుద్ధంలో కూడా పాల్గొంది. సిల్హెట్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడంలో, ఈశాన్య బంగ్లాదేశ్ విముక్తికి కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధంలో కృష్ణారావు చూపిన ధైర్యం, సాహసోపేత నిర్ణయాలు, నాయకత్వ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం పరమ విశిష్ట సేవా పతకంతో సత్కరించింది.

1975 – 76 మధ్యకాలంలో, దేశ భవిష్యత్ రక్షణ కోసం పునర్వ్యవస్థీకరణ,



ఆధునీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. ఆయన 1978–79 మధ్య ఆర్మీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ గా పని చేశారు. తదనంతరం, పదోన్నతి పొందారు. 1979–81 మధ్య కాలంలో వెస్టన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్– ఇన్ – చీఫ్ గా పని చేశారు. కృష్ణా రావు జూన్ 1, 1981 న ఆర్మీ స్టాఫ్ చీఫ్ గా నియమితులై, జూలై 1983 వరకు సమర్థ వంతంగా పని చేశారు. మార్చి 1982 నుండి జూలై 1983 వరకు సర్వీసులలో అత్యున్నత నియామకం అయిన చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ ఛైర్మన్ కూడా అయ్యారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బర్మా, బెలూచిస్తాన్ లలో పని చేశారు. దేశ విభజన సమయంలో తూర్పు, పశ్చిమ పంజాబ్‌ల్లో విధులు నిర్వర్తించారు. ఆయన ఆర్మీ ఛీఫ్ గా 1983 లో పదవీ విరమణ చేసారు. కృష్ణారావు సేవలను గుర్తించిన కేంద్రం ఆర్మీ చీఫ్‌గా రిటైరైన అనంతరం ఆయనకు గవర్నర్‌గా అవకాశం కల్పించింది. 1984–89 మధ్య నాగాలాండ్, మణిపూర్, త్రిపుర గవర్నర్‌గా ఆయన పని చేశారు. మధ్యలో 1988లో కొంతకాలం పాటు మిజోరం గవర్నర్‌గా అదనపు బాధ్యతలను నిర్వర్తించారు. 1989 – 90 మధ్య, తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో ప్రాక్సీ యుద్ధం గరిష్ఠ స్థాయికి చేరుకున్నప్పుడు, 1993 – 1998 మధ్య జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా తిరిగి పని చేశారు. ఉగ్రవాదం, తిరుగు బాట్లతో అట్టుడికిన కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనేందుకు కృషి చేశారు. ఆయన జనవరి 30 2016 న న్యూఢిల్లీలో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# గోదావరి ఉగ్రరూపంతో ప్రజల్లో ఆందోళన

### ములుగు జిల్లాలో తగ్గని గోదావరి ఉధృతి

### ఎక్కడ చూసినా నీట మునిగిన పంటపొలాలు

### రామప్ప ఆలయంలో వరదనీరు చేరిక

ములుగు,జూలై15 : గోదావరి పరివాహక ప్రాంతం ప్రమాదంలో ఉంది. మూడో ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహిస్తోంది. దీంతో తీర ప్రాంత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఏటూరునాగారం మండలం, రామన్నగూడెం పుష్కర ఘాట్ దగ్గర 18.600 మీటర్ల మేర గోదావరి ప్రవాహం ఉంది.ములుగు, వాజేడు మండలంలోని పేరూరు దగ్గర గోదావరి ఉగ్రరూపం దాల్చింది. 18.89 మీటర్లకు గోదావరి నీటిమట్టం చేరింది. దీంతో పరివాహక ప్రాంత ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలతో అన్నదాతకు అపారనష్టం వాటిల్లింది. లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. ఇంత నష్టం జరిగిన వ్యవసాయాధికారులు పంట నష్టాలను అంచనా వేయడం లేదు. పరిహారం వచ్చే అవకాశాలు కనిపించక రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పాటు పంటలు దెబ్బతిన్నాయి. ఎక్కడ చూసినా నీరే దర్శనమిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో ప్రజల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో గోదావరి నది తన మహోగ్రరూపంతో వణికిస్తోంది. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో భీకరంగా పోటెత్తుతోంది. ప్రవాహం ప్రమాదకర స్థాయిని దాటడంతో తీర ప్రాంతాల్లోని గ్రామాలు జలమయం అయ్యాయి. వేలాదిమంది జనం నిరాశ్రయులయ్యారు. రెండు జిల్లాల అధికారులు ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టారు. వర్షాల జోరు ఇంకా తగ్గక పోవడంతో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ఉన్న గ్రామాల్లోకి బ్యాక్ వాటర్



చేరటంతో పాటు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో అనేక గ్రామాలు జలదిగ్బంధం అయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచి పోవటంతో పాటు నిత్యావసర సరుకులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ముంపు ప్రాంతాల నుంచి పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. గోదావరి ఈ స్థాయిలో ఉప్పొంగడం 1986లో జరిగిందని, 36 ఏళ్లకు ఇప్పుడు మళ్లీ ప్రవహిస్తోందని చెబుతున్నారు. మరోవైపు ప్రపంచ వారసత్వ కట్టడంగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం అధిక వర్షాలతో ముప్పును ఎదుర్కొంటోంది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఆలయం చుట్టూ వరద నీరు వచ్చి చేరుతోంది. మురుగు కాల్వలోకి సాఫీగా నీరు వెళ్లేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆలయ ప్రాంగణంలోనే వర్షపు నీరు నిలిచిపోతోంది. రామప్ప దేవాలయం.. ఇటీవలే యునెస్కో గుర్తింపు పొందిన ఏకైక కట్టడం. కాకతీయులు మేధోసంపత్తిని, గజ, అశ్వ, సైనిక బలాలను ఉపయోగించి ఇసుక దిబ్బపై ఎంతో నేర్పు, పరిజ్ఞానంతో నిర్మించిన రాతి కట్టడం కావడంతోఅధిక వర్షాలతో ముప్పును ఎదుర్కొంటోంది. పురావస్తుశాఖ నిర్లక్ష్యం కారణంగా ఏటా వర్షాకాలంలో ఏదో ఒక సమస్య తలెత్తుతోంది. ఇటీవల ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రామప్ప ఆలయం చుట్టూ వరదనీరు చేరుతోంది. నలుమూలలా మురుగుకాల్వల్లో పూడిక మట్టి చేరింది. రామప్ప ఉపాలయాల పరిస్థితి మరీ దారుణంగా మారింది. కనీసం వరదనీటిని ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. 2020లో ఆలయం ఈశాన్య భాగంలోని ప్రహరీ వర్షాలకు కూలింది. ఇప్పటికీ మరమ్మతులు చేపట్టలేదు. 2017లో ఆలయానికి వెళ్లే మార్గంలో.. ప్రస్తుత పార్కింగ్ స్థలానికి దగ్గరలోని శివాలయం కూడా కూలి పోయింది. దీనిని పునరుద్ధరించ లేదు. 2015లో నీరు లీకవుతున్న ప్రాంతాలను గుర్తించి పైభాగంలోని ఒక పొరను పూర్తిగా తొలగించారు. కొత్తగా మళ్లీ శ్లాబ్ వేసినా ఫలితం లేకపోయింది. 2014లో ఆలయంలోని మరో 4చోట్ల నీరు కారడం మొదలైంది. దాన్ని అరికట్టడం కోసం పురావస్తుశాఖ ఆధ్వర్యంలో మరమ్మతులు చేశారు. పనులు నామ మాత్రంగా చేయడంతో సమస్య మళ్లీ ఉత్పన్నమైంది. 2013లో ఆలయంలోని ఈశాన్యభాగంలో చిన్నగా నీరు కారడం మొదలైంది. దాంతో అప్పుడప్పుడు పెచ్చులూడుతున్నాయి.ఇవీ చేయాల్సిన పనులు.. రామప్ప పర్యవేక్షణకు ఐఏఎస్ స్థాయి అధికారిని నియమించాలి. ఆలయ పరిధిలోని పురావస్తు శాఖ అధికారులు సైతం నిత్యం రామప్పలోను ఉంటూ విధులు నిర్వర్తించేలా చూడాలి. కాకతీయులు ముందు చూపుతో ఆలయం నలుమూలలా మురుగు కాల్వలను నిర్మించినా వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో ప్రమాదం ఏర్పడింది.

# లక్షల ఎకరాల్లో మునిగిన పంట

### ఇసుకమేటలతో పాటు..నీటి నిల్వతో కుళ్లిన మొక్కలు

### రంగంలోకి దిగని వ్యవసాయ శాఖ అధికారులు

### సాయం కోసం అన్నదాతల ఎదురుచూపు

హైదరాబాద్,జూలై15 ):భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో పంటలపై ఇసుక మేటలు వేశాయి. నీటమునిగి మొక్కలు కుళ్లిపోతున్నాయి. నష్టపోయిన రైతుల వేదన వర్ణనాతీతంగా ఉంది. అధిక వర్షాలతో వచ్చిన వరదతో వాగులు ఉద్ధృతంగా ప్రవహించడంతో సమీప పొలాల్లో భారీగా ఇసుక మేటలు వేశాయి. మైదాన ప్రాంతాలను తలపిస్తున్నాయి. వేల ఎకరాల్లో వేసిన సోయా, పత్తి పంటలు మునిగి పోయి నాశనమయ్యాయి. లక్షలు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టానని, పంట పూర్తిగా దెబ్బతినడంతో ఎలా తిరిగి కట్టాలో తోచడం లేదని వాపోతున్నారు. ఇంత జరిగినా ఇంకా వ్యవసాయశాఖ రంగంలోకి దిగలేదు. ఎన్ని ఎకరాల్లో పంటలు నీటమునిగాయో తెలుసుకునేందుకు వ్యవసాయశాఖ అంచనాలు వేయడం లేదు. మరోవైపు 'ప్రధాన మంత్రి పంటల బీమా' పీఎంఎఫ్‌బీవై పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం లేదు. దీంతో పరిహారం వచ్చే అవకాశాలు కనిపించక రైతులు ఆవేదన చెందుతున్నారు. పంటలు పూర్తిగా నాశనమై రైతులు నష్టపోయిన మాట వాస్తవమే అయినా.. వివరాలు సేకరించి పంపాలని వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, అందువల్ల తామేం చేయలేమని వ్యవసాయాధికారి ఒకరు తెలిపారు. తమ వద్ద ఎలాంటి వివరాలు లేనందువల్లే చెప్పలేకపోతున్నామని వివరించారు. అయితే, రాష్ట్రంలో 10.76 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిని రైతులు



తీవ్రంగా నష్టపోయారని తమ అంచనాల్లో తేలినట్లు రైతుసంఘాలు చెబుతున్నాయి.? ఒక్క ఆదిలాబాద్ జిల్లా పరిధిలోనే 18 మండలాల్లో 1,03,305 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు స్థానిక అధికారులు అనధికారి కంగా అంచనా వేశారు. నిజామాబాద్‌లో 40 వేల ఎకరాలు, కరీంనగర్‌లో 15 వేలు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని 191 గ్రామాల్లో 6493, కుమురం భీంలో 47,345, నిర్మల్ జిల్లాలో 20,294 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు సమాచారం. కొన్ని జిల్లాల్లో పంటలు నీటమునిగినా వ్యవసాయాధికారులు వివరాలు వెల్లడించడం లేదు.

? పత్తి, సోయా, మొక్కజొన్న వంటి పైర్లు ప్రస్తుతం చిన్న మొక్కల దశలో ఉన్నాయని, ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్నా అధిక తేమను తట్టుకోలేక చనిపోతాయని సీనియర్ వ్యవసాయాధికారి ఒకరు చెప్పారు. ఈ పొలాల్లో ఉన్న నీటిని వెంటనే బయటికి పంపేలా రైతులు చర్యలు తీసుకోవాలని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచించింది. అధిక తేమకు తెగుళ్లు వ్యాప్తి చెందే అవకాశముందని, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపింది.

## వృత్తిలో అంకితమై అసువులు బాసిన

# జర్నలిస్టు జమీర్

మొదటిపేజీ తరువాయి..

కారు, జమీర్ మృతదేహం లభ్యమైంది. మంగళవారం కారు గల్లంతైన నుంచి తోటి జర్నలిస్టులు, ఎమ్మెల్యే సంజయ్ తక్షణమే స్పాట్ కు స్వంతంగా కారు నడుపుకొని రాగా, మంత్రి కొప్పుల ఈశ్వర్, రాయికల్ మున్సిపాల్ ఛైర్మన్ మొర హంమాండ్లు, జగిత్యాల్ చైర్పసన్ బోగ శ్రావణి-ప్రవీణ్ లతోపాటు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత-సురేశ్ లు ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ గాలింపు చర్యలను ముమ్మర పరిచారు. అక్కడి వాతావరణం అనుకూలించని నేపథ్యంలో, గాలింపు చర్యలు అంతరాయం ఏర్పడగా, తోటి జర్నలిస్టులతోపాటు ఎమ్మెల్యే సంజయ్ అక్కడే ఉండి జర్నలిస్ట్ జమీర్ ఆచూకీ కోసం ఎదురు చూశారు.
వీరికితోడు జిల్లా కలెక్టర్ రవి, జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆదేశాలతో రూరల్ సి ఐ కృష్ణకుమార్ స్పాట్లోనే ఉండి తన బలగాలతోపాటు, సంబంధిత అధికారుల ను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వచ్చారు. జోరుగా కురుస్తున్న వానలో వర్షానికి, చలికి తట్టుకొంటు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, అధికారులు గాలింపు చర్యల్లో వున్నారు. తీరా గురువారం వరద నీటి కష్టాలను తట్టుకొని జర్నలిస్ట్ జమీర్ కోసం చేపట్టిన గాలింపు చర్యల్లో ఎట్టకేలకు మొదట కారు కనిపించగా అందరి కృషితో కారును బయటకు తీయగా అందులో జర్నలిస్ట్ జమీర్ ఆచూకీ లేకుండా పోయింది. తిరిగి గ్రామస్తుల సహకారంతో ఓ చెట్టు కొమ్మల్లో ఇరుక్కున్న జమీర్ మృతదేహాన్ని గుర్తించి ప్రణాళిక ప్రకారం మృతదేహాన్ని ఒడ్డుకు తెచ్చారు. తీరా ఉబ్బిపోయిన మృతదేహాన్ని చూసి ఎమ్మెల్యే సంజయ్ తోపాటు జగిత్యాల ప్రెస్ క్లబ్ బాధ్యులు, తోటి జర్నలిస్టులు కన్నీటి పర్యంతమయ్యారు. వృత్తిలో పైనుంచి వొత్తిడులను తట్టుకొని అరకొర వేతనాలతో వృత్తిపై నిబద్ధతతో ఇంతటి తెగింపుకు సిద్దమవుతున్న జమీర్ లాంటి జగిత్యాల జర్నలిస్టుల త్యాగాలు చిరకాలం నిలిచివుంటాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన తోటి సన్నిహితులతో చర్చించుకోవడం విశేషం. కాగా మంత్రి కొప్పుల ఈశ్వర్ తక్షణమే స్పాట్ లోకి వచ్చి అధికారులను అప్రమత్తం చేస్తూ చేసిన సహాయక చర్యలు శుక్రవారం నాటికి జర్నలిస్టు జమీర్ ను కాపడలేకపోయాయి. అయినా మేము ప్రభుత్వం జమీర్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే సంజయ్, మంత్రి కొప్పుల ఈశ్వర్ తన కాన్ఫరెన్స్ కాల్స్ లోనే మాట్లాడడం అందరికి నమ్మకం పెంచింది. ఏదీ ఏమైనా వృత్తిలో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి తిరిగిరాని లోకల్లోకి తరలి పోయిన జర్నలిస్టు జమీర్ చిరకాలం గుర్తుండిపోతాడని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లు ప్రకటించారు..

# ఐఐటీలో మద్రాస్ టాప్

## తొమ్మిదవ స్థానంలో హైదరాబాద్ ఐఐటీ

న్యూఢిల్లీ,జూలై14: నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ( ఎన్ఐఆర్ఎఫ్)ను విడుదల చేశారు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. అధికారిక వెబ్ సైట్ లో ర్యాకింగ్ సంబంధిత విషయాలను వెల్లడించారు. మొత్తం 11 కేటగిరీల్లో ఎన్ఐఆర్ఎఫ్ ఇండియా ర్యాంకింగ్స్ ప్రకటించారు. విశ్వవిద్యాయాలం, నిర్వహణ, కళాశాల, ఫార్మసీ, మెడికల్, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, లా, రిసెర్చ్, డెంటల్ కు సంబంధించిన విద్యాసంస్థలు ఉన్నాయి.టీచింగ్, లర్నింగ్ అండ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్యాడ్యుయేషన్ అవుట్ కమ్, ఔట్ రీచ్, ఇన్‌క్లూసివిటీ, పర్సెప్షన్ ఇలా ఐదు అంశాల కింద విద్యాసంస్థలకు మార్కులు కేటాయించి ర్యాంకులు ఇస్తారు. ఓవరాల్ గా అన్ని విభాగాల్లో తీసుకుంటే ఐఐటీ %--% మద్రాస్ తొలిస్థానంలో నిలిచింది. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2022: ఇంజనీరింగ్ విభాగం ర్యాంకింగ్స్ వరసగా.. 1)ఐఐటీ మద్రాస్, 2) ఐఐటీ ఢిల్లీ, 3) ఐఐటీ బాంబే, 4) ఐఐటీ కాన్పూర్, 5) ఐఐటీ ఖరగ్ పూర్, 6) ఐఐటీ రూర్కీ, 7) ఐఐటీ గౌహతి, 8) ఎన్ఐటీ తిరుచిరాపల్లి, 9) ఐఐటీ హైదరాబాద్ 10) ఎన్ఐటీ సూరత్కల్ నిలిచాయి.
ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2022: యూనివర్సిటీ ర్యాకింగ్స్: 1) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ , బెంగళూర్, 2) జవహర్ లాల్ యూనివర్సిటీ, ఢిల్లీ 3) జామియా మిల్లియా ఇస్లామియా, ఢిల్లీ, 4)జాదవ్ పూర్ యూనివర్సిటీ, కోల్ కతా, 5) అమృత విశ్వవిద్యా పీఠం, కోయంబత్తూర్, 6) బనారస్ హిందూ యూనివర్సిటీ, వారణాసి, 7) మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, మణిపాల్, 8) కలకత్తా యూనివర్సిటీ, కోల్ కతా, 9) వెల్లూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వెల్లూర్, 10) యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ ఉన్నాయి. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ 2022: ఓవరాల్ ర్యాంకింగ్స్, 1) ఐఐటీ %--% మద్రాస్, 2) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ , బెంగళూర్, 3) ఐఐటీ బాంబే, 4) ఐఐటీ ఢిల్లీ, 5) ఐఐటీ కాన్పూర్, 6) ఐఐటీ ఖరగ్ పూర్, 7) ఐఐటీ రూర్కీ, 8) ఐఐటీ గౌహతి, 9) ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(ఎయిమ్స్), ఢిల్లీ, 10) జె ఎన్ యూ, ఢిల్లీ స్థానాల్లో నిలిచాయి. మేనేజ్మెంట్ విభాగంలో మొదటిస్థానంలో ఐఐఎం అహ్మదాబాద్, రెండోస్థానంలో ఐఐఎం బెంగళూరు, మూడోస్థానంలో ఐఐఎం కోల్‌కత్తా, ఫార్మసీ కేటగిరీలో మొదటిస్థానంలో జామియా %--% న్యూఢిల్లీ, రెండోస్థానంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్, మూడోస్థానంలో పంజాబ్ యూనివర్సిటీ, చండీగఢ్, టాప్ 3 కాలేజీల కేటగిరీలో మొదటిస్థానంలో మిరిండా కాలేజి, న్యూఢిల్లీ, రెండో స్థానంలో హిందూ కాలేజి, న్యూఢిల్లీ, మూడోస్థానంలో ప్రెసిడెన్సీ కాలేజి, చెన్నై, ఆర్కిటెక్చర్ విభాగంలో మొదటిస్థానంలో ఐఐటీ రూర్కీ, రెండోస్థానంలో ఎన్ఐటీ కాలికట్, మూడోస్థానంలో ఐఐటీ, ఖరగ్‌పూర్, లా విభాగంలో మొదటిస్థానంలో నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా, బెంగళూరు, రెండోస్థానంలో నేషనల్ లా యూనివర్సిటీ న్యూఢిల్లీ, మూడోస్థానంలో సింబియాసిస్ లా స్కూల్, పూణే మెడికల్ కేటగిరీలో మొదటిస్థానంలో ఎయిమ్స్, న్యూఢిల్లీ, రెండోస్థానంలో పీజీఐఎంఇ, చండీగఢ్, మూడోస్థానంలో క్రిస్టియన్ మెడికల్ కాలేజి, వేలూర్ (తమిళనాడు) డెంటల్ కేటగిరీలో సవితా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ సైన్సెస్ %--% చెన్నై, రెండోస్థానంలో మణిపాల్ కాలేజి ఆఫ్ డెంటల్ సైన్సెస్ %--% మణిపాల్, మూడోస్థానంలో డా. డీవైపాటిల్ విద్యాపీఠ్, పూణే, రీసెర్చ్ కేటగిరీలో మొదటిస్థానంలో ఐఐఎస్సీ బెంగళూరు, రెండోస్థానంలో ఐఐటీ మద్రాస్, మూడోస్థానంలో ఐఐటీ ఢిల్లీ కృసాగుతునాయి.

# రిపోర్టర్ జమీర్ కుటుంబానికి అండగా ఉంటాం

మొదటిపేజీ తరువాయి..

1లక్ష ఆర్థిక సహాయం, ప్రకృతి వైపరీత్యాలు పథకం లో భాగంగా ప్రభుత్వం ద్వారా 4లక్షల రూపాయల పైన అందజేయటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు,ఎమ్మెల్సీ ఎల్ రమణ గారు.ఈ కార్యక్రమం









లో కౌన్సిలర్ లు,మైనార్టీ నాయకులు,నాయకులు,కార్యకర్తలు, ముస్లిం పెద్దలు, యువత,అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ కాన్వాయ్ పై దాడి

ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని గ్రామస్తుల ఆగ్రహం

వాహనాల అద్దాలు ధ్వంసం

ఎంపీ అరవింద్ గో బ్యాక్ అంటూ నినాదాలు

గ్రామంలో బ్రిడ్జి కట్టిస్తానన్న హామీని మరిచావని నిలదీత

దాడిపై ఆరా తీసిన అమిత్ షా

భౌతిక దాడులకు తెగబడటం సిగ్గు చేటు: బండి సంజయ్

టీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశాలతోనే దాడులు

ఇకపై రిపీట్ అయితే ఊరుకునే ప్రసక్తే లేదు: ఎంపీ అర్వింద్



జగిత్యాల,జూలై15: జగిత్యాల జిల్లాలో పర్యటిస్తున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కు చేదు అనుభవం ఎదురైంది. ఎన్నికల్లో హామీ ఇచ్చినా బ్రిడ్జి కట్ట లేదంటూ గ్రామస్తుల నిరసన తెలిపారు. అంతటితో ఆగకుండా ఎంపీ కాన్వాయ్ లోని వాహనాలపై దాడి చేసి అద్దాలు ధ్వంసం చేయడం కలకలం రేపింది. గోదావరి పరివాహక గ్రామం కావడంతో గ్రామాలను పరిశిలించేందుకు ఎంపీ అరవింద్ వెళ్లారు. అయితే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామస్తులు నిజామాబాద్ ఎంపీ అరవింద్ ని అడ్డుకున్నారు. గ్రామానికి సంబంధించి భూ వివాదం పరిష్కరించలేదని, ఏ ముఖం పెట్టుకుని ఇక్కడికి వచ్చారంటూ ఎంపీని నిలదీయడంతో చేదు అనుభవం ఎదురైంది. ఎంపీ గా గెలిపిస్తే గ్రామంలో బ్రిడ్జి కట్టిస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ, మల్లన్న గుట్ట సమస్య పరిష్కారం చేస్తానన్న హామీ ఎందుకు అమలు చేయలేదని గ్రామస్తులు ఎంపీ అరవింద్‌ను గట్టిగానే నిలదీశారు. ఎంపీ అరవింద్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అంతటితో శాంతించని గ్రామస్తులు ఆయన వెంట వచ్చిన కాన్వాయ్ లోని రెండు వాహనాలపై దాడి చేసి అద్దాలు పగలగొట్టారు. ఎర్దండి గ్రామస్తులు ఎన్నికలకు ముందు ధర్మపురి అరవింద్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి బీజేపీ నేత నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. గ్రామస్తులు ముందుకు వెళ్లడానికి ఒప్పుకోకపోవడంతో చేసేదేమీ లేక తన అనుచరులతో కలిసి ధర్మపురి అరవింద్ కాన్వాయ్‌తో తిరుగు



ప్రయాణమయ్యారు. అయినా గ్రామస్తులు శాంతించలేదు. ఎంపీ అరవింద్ గో బ్యాక్ అంటూ గట్టిగా నినాదాలు చేస్తూ కాన్వాయ్ ను ముట్టడించారు. ఆపై కాన్వాయ్ వాహనాలపై దాడికి పాల్పడి వాహనాల అద్దాలు ధ్వంసం చేశారు. రెండు వాహనాల అద్దాలు ధ్వంసం చేసినట్లు సమాచారం. తాము అడ్డుకున్నా పోలీసుల సహాయంతో ముందుకు వెళ్లే ప్రయత్నం చేయడంతో గ్రామస్తులు ఆవేశానికి లోనై ఎంపీ అరవింద్ కాన్వాయ్‌పై దాడికి పాల్పడ్డట్లు చెబుతున్నారు. బీజేపీ కార్యకర్తలు తమపై దాడికి పాల్పడ్డారని ఎర్దండి గ్రామస్తులు సైతం ఎంపీ అనుచరులపై ఆరోపణలు చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పై టీఆర్ఎస్ నాయకులు దాడి చేశారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. 'ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత వైఖరిని ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక భౌతిక దాడులకు తెగబడటం సిగ్గు చేటు. ఇది ముమ్మాటికీ పిరికిపంద చర్య అన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా టీఆర్ఎస్ దుశ్చర్యలను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. సీఎం కేసీఆర్ పాలనను, టీఆర్ఎస్ నేతల తీరును ప్రజల అసహ్యించుకుంటున్నారు. అయినా వారిలో మార్పు రాకపోగా ప్రశ్నించే వారిపై భౌతిక దాడులకు తెగబడటం వారి అవివేకానికి నిదర్శనం. టీఆర్ఎస్ నేతల బెదిరింపులకు, దాడులకు భయపడే ప్రసక్తే లేదు. ప్రజా సమస్యలపై నిలదీస్తూనే ఉంటాం. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరును కొనసాగిస్తూనే ఉంటామని' బండి సంజయ్ అన్నారు. ఇకపై రాళ్లు రువ్వితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు నిజామాబాద్ ఎంపీ అర్వింద్. వర్షం వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు వస్తే రాళ్లతో దాడులు చేస్తారా? మా ప్రభుత్వం వస్తే మేము ఇలాగే చేయాలా అని ప్రశ్నించారు ఎంపీ అర్వింద్. ఆరు రోజులుగా కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారికి పరిహారం అందించాలని కోరారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సొంత నియోజకవర్గం బాల్కొండలో పర్యటించిన ఎంపీ అర్వింద్ చెక్ డ్యాంల తీరుపై మంత్రిని ప్రశ్నించారు. చెక్ డ్యామ్ కట్ట పెంచి కట్టలు తెగిపోయేలా చేశారన్నారు. గతేడాది కూడా ఇదే విధంగా కట్ట తెగిపోయిందన్నారు. జిల్లాలో 30 చెక్ డ్యాంలు మంజూరయ్యాయని, అందులో 10 బాల్కొండ నియోజకవర్గంలోనే ఉన్నాయన్నారు. ఈ చెక్ డ్యాంలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మొత్తం కేంద్రం నిధులతోనే నిర్మించారని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో చెక్ డ్యామ్ ల నిర్మాణ కాంట్రాక్టును మంత్రి తమ్ముడు రమేష్ రెడ్డి చేస్తున్నారని ఎంపీ అర్వింద్ తెలిపారు. ఈ విషయం తనకంటే బాల్కొండ నియోజకవర్గంలోని ప్రజలకే ఎక్కువ తెలుసన్నారు. చుట్టాలకు కాంట్రాక్టులు ఇచ్చి నాసిరకంగా నిర్మాణాలు చేస్తూ ఇలా వర్షాలకు కొట్టుకుపోతున్నాయని ఆరోపించారు. వర్షాకాలం మొదట్లోనే ఈ స్థాయిలో వర్షాలు కురిసే లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ లో కూడా వర్షాలు కురుస్తాయని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమా పథకం అమలు చేయడంలేదని, 2018-19 నుంచి ప్రీమియం కట్టడం మానేశారన్నారు. వరదలో రైతులకు ఏ రకంగా నష్టపరిహారం చెల్లిస్తారని ఎంపీ అరవింద్ ప్రశ్నించారు. గతేడాది ప్రశాంత్ రెడ్డి నియోజకవర్గంలోనే పసుపు రైతులు వర్షాలకు తీవ్రంగా నష్టపోయారని, వారికి ఎలాంటి పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఇప్పటికైనా అడ్మినిస్ట్రేషన్ పై దృష్టి పెట్టి పంట నష్టం వాటిల్లింది అనేది తేల్చాలన్నారు. పంటలే కాదు, రోడ్లు, చెక్ డ్యాంలు, కల్వర్టులు డ్యామేజ్ అయ్యాయన్నారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ పై ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండిలో దాడి జరిగింది. ఈ దాడిపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఆరా తీశారు. దాడి జరిగిందని తెలియగానే అమిత్ షా ఎంపీ అర్వింద్‌కు ఫోన్ చేసి ఘటనకు గురించి అడిగితెలుసుకున్నారు. ప్లాన్ ప్రకారమే తనపై దాడి జరిగిందని, కార్యకర్తలపైనా దాడులు జరుగుతున్నాయని అమిత్ షాకు అర్వింద్ తెలిపారు. బీజేపీ నేతలు, కార్యకర్తలను లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీ నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఎంపీ అర్వింద్ అమిత్ షాకు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో అర్వింద్ ఎక్కడ తిరిగిన దాడులు జరుపాలని టీఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్యేలకు సూచించిందన్నారు. ఈ విషయాన్ని ఎంపీ కేంద్ర మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. ఇవాళ్టి దాడి వెనక ఎమ్మెల్యే విద్యాసాగర్ ఉన్నారని ఎంపీ అర్వింద్ ఆరోపిస్తున్నారు. ఓ ఎంపీపై దాడి చేయడాన్ని బీజేపీ అధిష్టానం తీవ్రంగా తప్పు పట్టింది. ఇది ఖచ్చితంగా టీఆర్ఎస్ శ్రేణులు పథకం ప్రకారం చేసిన దాడిగా బీజేపీ ఆరోపిస్తోంది. ఈ విషయంపై కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా స్వయంగా ఎంపీకి ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. ఎంపీ అర్వింద్ కాన్వాయ్‌పై దాడిని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా ఖండించారు. విషయం తెలిసిన వెంటనే తానే స్వయంగా తానే బీజేపీ ఎంపీ అర్వింద్‌కు ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలోని వరద బాధితుల్ని పరామర్శించడానికి వెళ్లారు అర్వింద్. గ్రామంలోని రావద్దంటూ స్థానికులు ఆయన కారును అడ్డుకున్నారు. ఎంపీ కారుతో పాటు మరో వాహనంపై దాడి చేయడంతో అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ విషయం ప్లాన్ ప్రకారమే తనపై దాడులు జరుగుతున్నాయని..బీజేపీ నేతలు, కార్యకర్తలను టార్గెట్ చేసుకొని టీఆర్ఎస్ నేతలు దాడులకు తెగబడుతున్నట్లుగా వెల్లడించినట్లుగా అర్వింద్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అర్వింద్ ఎక్కడ తిరిగినా దాడులు చేయాలని టీఆర్ఎస్ నాయకత్వం ఎమ్మెల్యేలకు సూచించిందని అర్వింద్ కేంద్రమంత్రితో చెప్పారు. అంతే కాదు శుక్రవారం తనపై జగిత్యాల జిల్లాలో జరిగిన దాడి వెనుక ఎమ్మెల్యే విద్యాసాగర్ అన్నారనే విషయాన్ని కూడా అర్వింద్ కేందమంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్

600 మందికి పైగా విద్యార్థులకు అస్వస్థత!

చికిత్సల కోసం ట్రిపుల్ ఐటీలోని ఆస్పత్రికి తరింపు

మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరా

విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆదేశం

ఘటనపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్న మంత్రి

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : హరీశ్‌రావు

బాసర,జూలై15: నిర్మల్ జిల్లా బాసరలోని ట్రిపుల్ ఐటీలో శుక్రవారం ఫుడ్ పాయిజన్ జరిగింది. మెస్ లో శుక్రవారం మధ్యాహ్నం ఎగ్ కర్రీ రైస్ తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.రెండు మెస్ లలో శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థులకు ఆహారంగా ఎగ్ కర్రీ రైస్ ను అందించారు. అయితే ఎగ్ కర్రీ రైస్ తిన్న విద్యార్థులు గంటన్నర తర్వాత వాంతులు, విరేచనాలు చేసుకున్నారు. 600 మందికి పైగా విద్యార్థులు స్వల్ప వ్యవధిలోనే వాంతులు, విరేచనాలు చేసుకున్నారు. వారంతా హాస్టల్ గదుల నుంచి చికిత్సల కోసం ట్రిపుల్ ఐటీలోని ఆస్పత్రికి వచ్చారు. ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత చెందిన విద్యార్థులకు ట్రిపుల్ ఐటి ఆసుపత్రి నిర్వాహకులు ప్రథమ చికిత్సలు నిర్వహించారు.
తీవ్ర అస్వస్థతో ఉన్న పలువురు విద్యార్థులను రెండు అంబులెన్సులలో నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. ట్రిపుల్ ఐటీలోని ఆసుపత్రిలో వైద్య సిబ్బంది తక్కువగా ఉండడం, అస్వస్థత చెందిన విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో సత్వర వైద్య సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే భైంసా, ముధోల్ ఆసుపత్రుల నుంచి వైద్యాధికారులను, ఆరోగ్య సిబ్బందిని బాసర ట్రిపుల్‌ఐటీకి తరలిస్తున్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఈ -1, ఈ -2 మెస్ లో మధ్యాహ్న%శీ% భోజనం చేసిన సుమారు 600 మంది అస్వస్థతకు గురయ్యారు. వారికి ఆర్జీయూకేటీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.
బాసర ట్రిబుల్ ఐటీ అంబులెన్స్ లో కొందరిని ఆసుపత్రికి తరలించారు. ఏబీపీ దేశం రిపోర్టర్ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ను ఈ ఘటనపై వివరణ కోసం సంప్రదించగా ఆయన స్పందించలేదని తెలుస్తోంది. ఫుడ్ పాయిజన్ పై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. కలెక్టర్, బాసర ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితి గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులను జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆదేశించారు. ఈ ఘటనపై విచారణ జరిపి తక్షణమే నివేదిక ఇవ్వాలన్నారు. ఫుడ్ పాయిజన్ కు కారణాలు గుర్తించి రిపీట్ కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావును స్పందించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.ట్రిపుల్ ఐటీ డైరెక్టర్, కలెక్టర్, జిల్లా వైద్యాధికారులతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక వైద్య బృందాలను పంపడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. నిరంతరం వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు.

## జమీర్ కుటుంబానికి 20 లక్షలు పరిహారం ఇవ్వాలి : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల, జులై 15 (ప్రజా మంటలు) :** వార్త కవరేజ్ కోసం వెళ్లి వరదప్రవాహంలో కొట్టుకొని వెళ్లి మృతి చెందిన జగిత్యాలకు చెందిన జర్నలిస్ట్ జమీర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరారు.
శుక్రవారం జమీర్ అంత్యక్రియల్లో పాల్గొన్న జీవన్ రెడ్డి మాట్లాడుతూ జమీర్ కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షల పరిహార%శీ% తో పాటు అలాగే ఇళ్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తున్న జమీర్ భార్య ఉద్యోగాన్ని పర్మినెంట్ చేయాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తో జమీర్ విషయ%శీ%పై మాట్లాడుతానని జీవన్ రెడ్డి చెప్పారు. జర్నలిస్ట్ జమీర్ కుటుంబానికి సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.
అలాగే బతికేపల్లి సర్పంచ్ జమీర్ కుటుంబాన్ని ఆదుకొని, జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకుంటుందనే భరోసాకల్పించాలని బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి అన్నారు. విధినిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టు జమీర్ కుటుంబాన్ని ఆదుకోవాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జెడ్పి చైర్పర్సన్ దావా వసంత జమీర్ అంతిమయాత్రలో పాల్గొని కుటుంబసభ్యులను ఓదార్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జమీర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి కొప్పుల ఈశ్వర్

**జగిత్యాల, జులై 15 (ప్రజా మంటలు) :** గత మూడు రోజుల క్రితం రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలోని,గోదావరి నదిలో చిక్కుకున్న 9 మంది వ్యవసాయ కూలీల వార్త కవరేజ్ చేసేందుకు వెళ్లిన ఎన్ టీవీ ఛానల్ రిపోర్టర్ జమీర్ వరదలో చిక్కుకొని మరణించడం చాల బాధాకరమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, జమీర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి కుటుంబనికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని మంత్రి ఈశ్వర్ కోరారు.

## ఆపరేషన్ ముస్కాన్‌లో బాగంగా 4 గురు బాల కార్మికులకు విముక్తి



జగిత్యాల జూలై 15 (ప్రజా మంటలు) : బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు, దీనిలో బాగంగా జగిత్యాల సబ్ డివిజన్ పరిధిలో శివం ఆటో వర్క్ షాప్ లో బాలకార్మికు లచే పని చేపిస్తునరన్న సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ కిరణ్ అద్వర్యంలో ఎస్ .ఐ రహీమ్ మరియు చైల్డ్ లైన్ , లేబర్ డిపార్ట్మెంట్ వారితో తో ప్రత్యేక బృందగా ఏర్పడి విస్తృతంగా తనిఖీలు నిర్వహించగా 4 గురు బాలకార్మికులను గుర్తించి వారిని సిడబ్ల్యూ సి ముందు హాజరు పరిచారు, అనంతరం సంబదిత యాజమాన్యం పై చట్ట ప్రకారం అధికారులు కేసు నమోదు చేశారు
ఈ సందర్భం గా ఎహెచ్ టీ యు ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మలన కోసం బాధ్యతాయుతంగా అందరు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా చిన్నారులతో వెట్టిచాకిరి చేయించుకోవడం చట్టరీత్యానేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి జనగామకు వచ్చిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన జనగామ ప్రెస్టన్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ బక్క ప్రవీణ్ కుమార్.



జగిత్యాల పట్టణం మాజీ మున్సిపల్ చేర్మన్ మెట్ట బట్టి అనారోగ్యం కారణంగా కరీంనగర్ లోని ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ వుండగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎల్. రమణ

## క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన ఎంపీపీ మేకల సప్న

**ఎల్కతుర్తి జూలై 15 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్ లో



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఎంపీపీ మేకల స్వప్న మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఆటలు కళా నైపుణ్యాలతో పాటు చదువు విషయంలో ప్రతిభను కనబరచాలని ఏ పరీక్షలు నిర్వహించినా అధిక మార్కులతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఈనాటి పౌరులే రేపటి దేశ పురోగతికి బాటలు వేసే వ్యక్తులుగా ఎదగాలని తెలిపారు స్కూల్ యాజమాన్యానికి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తూర్పాటి సునీత ఏపీఓ రాజు పంచాయతీ సెక్రెటరీ గూగుల్లోతు తిరుపతి, కారోబార్ గుడెల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను డ్రగ్స్ బారి నుండి రక్షిద్దాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి

**హన్మకొండ జులై 16 (ప్రజామంటలు):** మాదక ద్రవ్యాల నుండి జిల్లా యువతను




విముక్తుల్ని చేయాలనే ఉద్దేశంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఎంజీఎం మరియు బన్ను ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నాయి కిరణ్ సెకండ్ పేస్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోష్ చొరవ తో నిర్వహించబోతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి, డ్రగ్స్ రవాణా వల్ల ఎదురయ్యే చట్ట పరమైన సమస్యల గురించి, ఇతరత్రా మాదక ద్రవ్యాల వల్ల శరీరం లో కలిగే ఫలితాల గురించి కౌన్సెలింగ్ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు.



జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హరిత హారంలో భాగంగా దాదాపు 25 మొక్కలు నాటారు. ఇందులో పాల్గొన్న సూపరింటెండెంట్ డా. రాములు మరియు ఓఎస్డి శశి కాంత్ రెడ్డి, ఆకుల విశాల్, రమేష్, రాజేంద్ర ప్రసాద్, పూర్ణ చందర్, పవన్, సుజాత, భాగ్యశ్రీ శానిటేషన్ సిబ్బంది

### జనగామ ఆసుపత్రి పై తెలంగాణ వైద్య విధాన పరిషత్

## సంచాలకులకు వినతిపత్రం అందజేసిన బిజెపి

**జనగామ జూలై 15 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే అనేక సమస్యలు తిష్ట వేశాయని వివరిస్తూ బిజెపి జనగామ జిల్లా తెలంగాణ వైద్య విధాన పరిషత్ సంచాలకులకు శుక్రవారం జనగామలో వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో జిల్లా ప్రధాన కేంద్రంలోగల ప్రభుత్వ ఆసుపత్రిలో గత 4 సంవత్సరాలుగా సిటి స్కాన్ యంత్రం పని చేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కరోనా విపత్కర సమయంలో కూడా ఈ యంత్రం అందుబాటులో లేక ప్రజలు ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో జేబులు గుల్ల చేసుకున్నారు. ఈ విషయమై అనేక సార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకునే వారు లేరు. గత 3 సంవత్సరాలుగా ఎక్స్రే విభాగంలో టెక్నీషియన్స్ లేరుకరోనా సమయంలో నెలకొల్పిన యంత్రం మూడు నెలల నుండి పనిచేయడం లేదు. ఎం.ఐ.టి. విద్యార్థుల నుండి కెమికల్స్ కొనుగోలు పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అరకొర సౌకర్యాలతో ఉన్న మాతా శిశు ఆసుపత్రిలో రోగుల పరీక్షల కోసం సుమారు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరీక్ష కేంద్రానికి పంపుతున్నారు. అత్యవసర పరిస్థితులలో ఆసుపత్రికి వచ్చే వారితో సిబ్బంది ప్రవర్తన చాలా అవమానకరంగా ఉంటుంది. ఈ విషయాలపై దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలకు వైద్య సేవలు అందించగలరని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి, ఉడుగుల రమేష్, పవన్ శర్మ, శివరాజ్ యాదవ్, కాసుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## గోదావరి వరదల్లో నిరాశులైన కుటుంబాలకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**ధర్మపురి జూలై 15 (ప్రజామంటలు):** మండలం లోని రాయపట్నం గ్రామంలో బ్రిడ్జి వద్ద చేపలు పట్టుకుని జీవనం సాగిస్తున్న కుటుంబాలు, గోదావరి వరద ఉధృతి వల్ల నిరాశ్రులయ్యారు. వారికి ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది. ఈ రోజు కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, మండల అధ్యక్షులు రాందేని మొగిలి, గటికే కమలాకర్, లెక్కల రాజు, తనుగుల తిరుపతి, గొర్ల ధర్మయ్య, సురేష్, అంజిత్, అనిల్, డేవిడ్ మరియు ప్రశాంత్ పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో యువకుడు ఆత్మహత్య

**హుస్నాబాద్ జూలై 15 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని హనుమకొండ రోడ్ లో గల విశాల పరపతి సంఘం భవన సముదాయ షటర్ లో కొప్పు వినయ్ (25) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. మృతుడిని అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన యువకునిగా గుర్తించారు. మృతుడు వినయ్ గత 7 సంవత్సరాలుగా విశాల పరపతి సంఘం హుస్నాబాద్ లో తాత్కాలిక ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నిన్నటి రోజు గురువారం ఉదయాన్నే ఇంటి నుండి ఆఫీసుకు వచ్చిన వినయ్ తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో స్నేహితులందరినీ విచారించామని, చివరకు వినయ్ పనిచేసే సొసైటీ ఎరువుల గోదాం వద్దకు వెళ్ళి షటర్ లో చూడగా వినయ్ ఆఫీస్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించాడని మృతుడి తండ్రి కొప్పు బాబు తెలిపారు. ఈ అనుమానాస్పద మృతికి హుస్నాబాద్ ప్యాక్స్ చైర్మన్, వైస్ చైర్మన్, ఓ ఉద్యోగి కారణమని ఆరోపిస్తూ వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వినయ్ ఆత్మహత్య చేసుకోలేదని ఎవరో కావాలనే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వినయ్ తల్లిదండ్రులు వాపోతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వద్దకు చేరుకున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విలపించారు.



అయితే విశాల పరపతి సంఘంలో తాత్కాలిక ఉద్యోగిగా పని చేస్తున్న మృతుడు వినయ్ 26 లక్షల రూపాయలు సంఘంలోనివి వాడుకున్నట్లు తెలుస్తోంది. తిరిగి వాటిని చెల్లించే విషయంలో ఒత్తిడికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు.

## చిత్రలేఖనం అద్భుతమైన కళ

**జనగామ జూలై 15 (ప్రజామంటలు):** చిత్రలేఖనం అద్భుతమైన కళ అని, ఊహకు ప్రతిరూపం ఇచ్చే కళను అదరించాల్సిన అవసరం ఉందని, సామాజిక స్పృహ కలిగిన చిత్రాలు వేయాలని జనగామ జిల్లా కేంద్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా గ్రంథాలయంలో కీ.శే. మసురం పుల్లయ్య 92వ జయంతి సందర్భంగా స్టేట్ లెవల్ చైల్డ్ ఆర్ట్స్ ఎగ్జిబిషన్ - 2022 ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళానిలయం వ్యవస్థాపకులు మసురం రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు, మానవ జీవన విధానం చిత్రకళలో అర్థవంతంగా వివరించడం అభినందనీయమని అన్నారు. చిత్రకళారం గంలో మూడు తరాలుగా మసురం రాజేంద్రప్రసాద్ కుటుంబం చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. చిత్రకళను ఆచరించాలని కృష్ణా రెడ్డి కోరారు. మనో సంకల్పం తో చిత్రకళ కు అంకురార్పణ జరుగుతుందని లయన్స్ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... మూడు రోజుల పాటు జాతీయ స్థాయిలో ఏర్పాటు చేశామని అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన, ఆర్ట్ గ్యాలరీ బ్రోచర్ ఆవిష్కరించారు. చిత్రలేఖనాలు వేసిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈకాటర్యక్రమంలో కవి తిలక డాక్టర్ లింగపల్లి రామచంద్ర, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షుడు పెట్లోజు సోమేశ్వరాచారి, జి. వై. గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ, ప్రజా వాగ్గేయకారుడు సాంబరాజు యాదగిరి, కవి డాక్టర్ వేముల సదానందం, వాసవి గెలాక్సి క్లబ్, అద్యక్షుడు గందే వేణు, కీర్తి నర్సయ్య, గ్రంథాలయ అధికారి కృష్ణ, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, గజవెల్లి ప్రతాప్, వినిషీత్,నవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన వోరగంటి

**మానకొండూర్ జులై 15 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల నర్సయ్య, కేశవపట్నం గ్రామానికి చెందిన రావుల వెంకటరమణ, మరియు ముత్తారం గ్రామానికి చెందిన కుమ్మరి విజయ్ ఇటీవల మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్. వారి కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి సానుభూతిని తెలిపారు. మండల సుడిగాలి పర్యటనకు విచ్చేసిన ఓరుగంటి ఆనంద్ ను చూసి తెలంగాణ ఉద్యమకారులు, యువకులు, మహిళలు, విశ్రాంత ఉద్యోగులు దగ్గరకు వచ్చి ఆనంద్ అన్న ను ఆప్యాయంగా పలకరిస్తూ నాటి ఉద్యమ పరిస్థితులను, ఆనంద్ అన్న చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ తనను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, వోరగంటి యువసేన నాయకులు, దళిత సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## కీచక పోలీసులను శాశ్వతంగా ఉద్యోగాల నుండి తొలగించాలి

### జిల్లా కన్వీనర్ అఖిల్ పాషా

**కరీంనగర్ జులై 15 (ప్రజామంటలు):** ఇటీవల మహిళల పట్ల కొంత మంది పోలీసుల అసభ్య ప్రవర్తన సిగ్గు చేటు. వారిని సస్పెండ్ చేయకుండా ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలి. పోలీస్ స్టేషన్ లోనే రక్షణ కరువైతే ప్రజలను రక్షించేది ఎవరని మండిపడ్డ తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా కన్వీనర్ మొహమ్మద్ అఖిల్ పాషా. ఆయన మాట్లాడుతూ.... ప్రజలను రక్షించాల్సిన కొంత మంది పోలీసులు ఇటీవల మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం సిగ్గు చేటని , ఇటీవల రాష్ట్రము లో కొంతమంది సిఐ, ఎస్ఐ స్థాయి వ్యక్తులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం సభ్య సమాజం తల దించుకుంటుందని, ఇలాంటి పోలీసు అధికారులు చట్టాన్ని తప్పు దోవ పట్టిస్తూ, వారి స్వలాభం కోసం కొంత మంది నాయకుల ప్రోద్బలం తో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, ఇలాంటి కీచక పోలీసులను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయకుండా పోలీసు ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి, సామాన్య ప్రజలకు పోలీసు శాఖ అండగా ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా లోపం

### అధికారుల నిర్లక్ష్యం

**కరీంనగర్ జూలై 15 (ప్రజామంటలు):** కరీంనగర్ నుండి వేములవాడ ప్రధాన



రహదారిలో బావుపేట (ఆసిఫ్ నగర్) వరకు నిర్మించిన నాలుగు లైన్ల రహదారి అధికారుల అలసత్వం, గుత్తేదారుల నాణ్యతా లోపం వల్ల నిర్మించిన మూడు నెలల్లోనే ప్రధాన రహదారి వర్షాలకు కుంగి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకం రోడ్డు పనులు చేస్తున్నా అధికారులు కానీ, అధికార పక్షం కానీ, ప్రతిపక్ష నాయకుల కానీ స్పందించక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలని ప్రజలు కోరుతున్నారు.

## బాసర ఫుడ్ ఐఐఐటిత లో పాయిజన్ పై ఈటల రాజేందర్ స్పందన

**హన్మకొండ జూలై 15 (ప్రజామంటలు):** ప్రభుత్వం పట్ల వ్యక్తం చేసిన నిరసనల తరువాత కూడా బాసర ఐఐఐట్ని లో ఫుడ్ పాయిజన్ అయ్యింది. అంటే



అధికారుల నిర్లక్ష్యం వల్ల క్యాంపస్ లలో భోజనం కలుషితమవుతున్న సంఘటనలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డైట్ ఛార్జీలు ఎప్పటికప్పుడు అందించాం. ఇప్పుడు బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్స్ సరుకులు సరైనవి అందించడం లేదు. ఇది పూర్తిగా ప్రభుత్వ వైఫల్యం. ఏది ఏమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరద బాధితులకు తల్లి పేరున సహాయం

**ధర్మపురి జూలై 15 (ప్రజామంటలు):** గత ఐదు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి వరదలు రావడంతో చాలా మంది నిరాశ్రయులయిన వారి కోసం కీ.శే. దామెర



జయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు దామెర రామ్ సుధాకర్ ఆధ్వర్యంలో 500 దుప్పట్లు పంచుతూ పులిహోర ప్యాకెట్లు యూపిఎస్ పాఠశాలలో బోయవాడ లో మరియు పుష్కర ఒడ్డెర కాలనీలో గోలివడా లో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెజ్జారపు లవన్ కుమార్, సంగి నర్సయ్య, గాజు భాస్కర్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, కందాల మూర్తి, నలుమాసు వైకుంఠం, డివిటి శ్రీధర్. పోగుల గుండయ్య, బాకీ రాజేష్, పల్లెర్ల సురేందర్, నరెడ్ల శంకర్, ప్రణీత్, అసం సురేష్, కస్తూరి రాజన్న కొనపర్తి ప్రసాద్, ఆనందసు నవీన్, బండారి గణేష్, ముడుసుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జనగాం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్

**జనగాం జూలై 16 (ప్రజామంటలు):** శుక్రవారం జనగామ ప్రధాన ఆసుపత్రిని వైద్య విధాన పరిశత్ కమిషనర్ జె. అజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.



ఆసుపత్రి లోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ లో కేసులను పెంచాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ సుగుణాకర్ రాజు కు సూచన చేసారు. ఆసుపత్రి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## మోడల్ స్కూల్, కాలేజి దరఖాస్తుల గడువు జూలై 17 వరకు పెంపు

**హన్మకొండ జూలై 16 (ప్రజామంటలు):** కమలాపూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజిలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆఖరు తేదీని ఈ నెల 17 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ డా. జి అనిత తెలిపారు. 10 వ తరగతి పాసైనవారు తమ ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 17 వరకు మోడల్ స్కూల్, జూనియర్ కాలేజి కార్యాలయం లో అందజేయాలని ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**గొల్లపల్లి జులై 15 (ప్రజామంటలు):** వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి గొల్లపెల్లి మండలంలో దెబ్బతిన్న పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్



సింగ్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పల్లె గొల్లపల్లి సిల్వకోడూర్ భీమ్రాజు పల్లి లక్ష్మీపూర్ గ్రామాల్లో అధికారులు పర్యటించి పంట నష్టాలను అంచనా వేశారు. ఈ సందర్భంగా పంటల సంరక్షణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. చేపట్టాల్సిన యాజమాన్యాన్ని పద్ధతుల గురించి రైతుల వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో బొట్ల కరుణ, సైంటిస్ట్ అండ్ కో ఆర్డినేటర్ మదన్ మోహన్ రెడ్డి, ఏఈవోలు గంగాధర్ నాయక్, అలేఖ్య, సర్పంచులు నిశాంత్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, దావు మల్లక్క సత్తయ్య ఉప సర్పంచు మారం రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## ఎస్సార్ హెల్పింగ్ హాండ్స్ ద్వారా మరోసారి ఆపన్న హస్తం

**కరీంనగర్ జూలై 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా, బీర్పూర్ మండలం, కొల్వాయి గ్రామానికి చెందిన సల్ల మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. దానివల్ల తలకు తీవ్రంగా గాయపడడం జరిగింది కావున ఆ చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళారు. వారికి ఎనిమిది లక్షలు రూపాయలు ఖర్చు అవుతుంది అని కరీంనగర్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్





యాజమన్యం తెలిపింది. దిగువ మధ్య తరగతికి చెందిన మల్లేష్ కుటుంబీకులు అంత మొత్తాన్ని అందించడం చాలా కష్టతరమైన పరిస్థితిగా మారింది. అయితే వారి బంధువుల నుండి ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్సార్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారికి తమ వంతు సహాయంగా 1,60,000గా రూపాయలు అందించడం జరిగింది. హెల్పింగ్ అండ్స్ అధ్యక్షులు కె. వెంకటరమణ, మాట్లాడుతూ.... వీరికి ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక వ్యక్తికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలుపుతూ, బాధిత కుటుంబానికి అండగా వుంట్టమని వారికి మనో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్గ్ హాండ్స్ గౌరవ అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత చుక్క శ్రీనివాస్, గౌరవ ముఖ్య సలహాదారులు పటేల్ శ్రవణ్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి సభ్యులు బోడ ఆంజనేయులు, హరీష్, చందు, మోహన్, చంద్రశేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రంగా మండల సర్వ సభ్య సమావేశం

**తరిగొప్పుల జులై 15 (ప్రజామంటలు):** రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. ఎంపీపీ జొన్నగాని హరిత సుదర్శన్ గౌడ్ అధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.




ఈ సమావేశానికి ముఖ్యమైన శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. అధికారులు మాట్లాడుతూ.... మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు ముఖ్యమైన శాఖల అధికారులు రాకపోవడంతో సమావేశాలు ఎందుకని మండిపడ్డారు. గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏలాంటి తిర్మనలు చేయలేదు. వ్యవసాయ, ఉపాధి హామీ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పశువైద్య శాఖ, విద్యుత్ శాఖ అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ, తహసీల్దార్ వి అరుణ, జేడ్పిటిసి ముద్దసాని పద్మజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండలాభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైనందున వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవల దించాలన్నారు. ఈ సమావేశంలో యంపీడీవో జయరావు, వైస్ఎంపీపీ చెన్నూరి ప్రమీల, కోఆప్షన్ మెంబర్ ఏరువ ఇన్నమ్మ, ఎంపీటీసీ అర్జుల మదుసూధన్రెడ్డి, సర్పంచులు దామెర ప్రభుదాస్, బీరెడ్డి జార్జిరెడ్డి, బుచ్చిరాజ్ యాదవ్, బానోతు రవి, బెల్లపు రాజు, ఎర్ర లక్ష్మి, తిరుపతి నాయక్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమీర్ భాయ్! విధుల్లో నీకు నీవే సాటి

● వి మిస్డ్ యూ...

జర్నలిజాన్ని బాధ్యతగా తీసుకునేవాళ్లలో జమీర్ ముందు వరుసలో ఉంటారు. కనీసం జీతాలు రావు....కంట్రిబ్యూటర్ కు నెలా నెలా కూడా యాజమాన్యాలు ఇవ్వలేం... రోజువారి ప్రయాణ భత్యాలు కూడా చెల్లించుకోలేని స్థితిలో ఉన్న నీలాంటి పేదవాడికి ఈ వృత్తి తగదని ఎంత సర్ధి చెప్పినా..."జర్నలిజం నా పాషన్ సర్" అని నెల రోజులు కరీంనగర్ కు తిరిగాడు. జగిత్యాల ప్రాంతానికి చెందిన సూర్యం (ఎంఎస్వో ) సిఫారసు మేరకు జమీరు కున్న ఇష్టాన్ని, వృత్తి పట్ల ఉన్న నిబద్ధను గుర్తించి ఎన్ టి వి జగిత్యాల కంట్రిబ్యూటర్ గా లో చేరాడు. చేరినరోజునుండి ఏదో ఒక బ్రేకింగ్ ఇవ్వాలి...వార్త సేకరణలో ఎలక్ట్రానిక్ మీడియాకు తగట్టుగా వార్తలివ్వాలనే తపనతో దశాబ్దం పాటు పని చేస్తున్నారు. జగిత్యాల చుట్టూ ఆ రోజుల్లో ఎన్. టి. వి. లో వచ్చిన ప్రతీ బ్రేకింగ్ సమాచారం జమీర్ దే. గల్ఫ్ కష్టాల ఇతిబాధలు, మూఢనమ్మకాల జాడ్యంతో పాటు జగిత్యాల పల్లెల్లో జరిగే ప్రతీ సమాచారాన్ని ముందే చేరవేసేవారు. ఇటీవలి కోవిడ్ సమయంలో కూడా ఒక జర్నలిస్ట్ గా అత్యంత దైర్య సాహసాలతో వార్త కవరేజీలో ముందున్నారు. ఒక దశలో పిపిఈ కిట్లు లేకుండా కోవిడ్ వార్డుల్లో కెమెరా పట్టుకుని తిరిగాడు. ఇటీలి ఘటన చూస్తే జమీర్ చాల మొండిగా దైర్యంగా వరదలో ప్రయాణం చేశారు. తన తోటి ఒకరిద్దరు జర్నలిస్ట్ మిత్రులు ఆ రాత్రి సహాయ శిబిరం (ఒక బడి) లో నిద్రించి తెల్లారి వారి ఇండ్లకు చేరుకున్నారు. కాని నాకు ఏమి కాదులే అనే మొండి ధైర్యం జమీర్ ప్రాణాలమీదకు తీసుకొచ్చింది. పేద ముస్లిం కుటుంభానికి చెందినప్పటికీ ఎక్కడా తగ్గకుండా తోటి జర్నలిస్ట్ లతో కలివిడితో ఉంటూ తన దైన మార్కును వేసుకున్నారు. ఇప్పటికీ ప్రతీ



సందర్భంలోనూ ఫోన్లు చేసి యోగ క్షేమాలను గుర్తు చేసుకునే ఇలా విధి నిర్వహణలో వరదల్లో చిక్కుకుని అందరికీ దూరం కావడం దురదృష్టకరం. ఎన్టీవి లోనే దాదాపు పదేండ్లుగా పనిచేస్తున్న జమీర్ కుటుంబాన్ని ఆ యాజామాన్యం ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. వార్త సేకరణ కోసం విధి నిర్వహణలో అమరుడైన జమీర్ కు తెలంగాణ మీడియా అకాడమి కూడా అండగా నిలువాల్సిన అవసరం ఉందని గుర్తూ చేస్తూ.....
జమీర్ భాయ్ వి మిస్డ్ యూ....

**తోటి జర్నలిస్ట్, అఖిల్ పాషా**
**ప్రజామంటలు రిపోర్టర్, మానకొండూర్**

## ఘనంగా ప్రారంభమైన లష్కర్ బోనాల జాతర

● 5 వేల బోనాలతో భారీ ఊరేగింపు
● పోతరాజులతో కలసి మంత్రి తీన్మార్ స్టెప్పులు

**సికింద్రాబాద్ జులై 15 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే సాయన్న లు బోనాల జాతర ఉత్సవాలను ప్రారంభించారు. తెలంగాణ బోనాల వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షురాలు లింగాల పుష్పలత ఆధ్వర్యంలో మొదటి రోజు ఐదు వేల బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చిన మహిళా భక్తులు ఉజ్జయిని మహంకాళి అమ్మవార్లకు సమర్పించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈసందర్బంగా బోనాల ఊరేగింపులో పోతరాజులతో కలసి మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ఉత్సాహంగా తీన్మార్ స్టెప్పులతో డ్యాన్స్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బాబన్న, భానుప్రకాశ్, ఆలిండియా ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సంఘ ప్రెసిడెంట్ అల్లాదుర్గం సురేశ్, తదితరులు పాల్గొన్నారు.



## జూలై 25 నుండి రెవెన్యూ సహాయకుల నిరవధిక సమ్మె

**తహాశీల్దార్ కు సమ్మె నోటీసులు అందజేత**

**చిగురుమామిడి జూలై 15 (ప్రజామంటలు):** రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రెవెన్యూ సహాయకుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షుడు కున రాజేందర్ తెలిపారు. శుక్రవారం మండల తహసిల్దార్ ముబిన్ హమ్మద్ కు సమ్మె నోటీసులు అందించారు. కొత్త కమిటీ లెటర్ ప్యాడ్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ 2017, 2020 సంవత్సరాల్లో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. సమగ్ర కుటుంబ సర్వే నుండి నేటి దళిత బందు పథకాన్ని అమలు చేయడం వరకు గత పది సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో వెట్టిచాకిరి చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించని పక్షంలో 25 తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తామని పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అందే రవీందర్ ఉపాధ్యక్షుడు నారాయణపురం రాజు, జనరల్ సెక్రెటరీ బూడిద సత్తయ్య, జాయింట్ సెక్రటరీ తల్లా శ్వేత, సెక్రెటరీ మాచమల్ల వెంకట నర్సు, కోశాధికారి పైస సతీష్, ఆర్గనైజర్ మేదిని శ్రీకాంత, పెనుకుల తిరుపతి, జన్నవేని ప్రవీణ్, మట్టెల లక్ష్మయ్య, తీగల సరస్వతి, మరెల్లే లచ్చయ్య, తలరి లింగయ్య, అడ్వైజర్ మేశ రాజయ్య, పెనుకిల



నరసయ్య, మీడియా సుకోసి స్వాతి, అనిత దేవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లకు ఇరువైపులా 3 వరసలు చెట్లు నాటాలి

**జనగామ జూలై 15 (ప్రజామంటలు):** రోడ్లకు ఇరువైపులా 3 వరసలు చెట్లు నాటాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మండల అధికారులను



ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ లింగాల ఘన్పూర్ నుండి పాలకుర్తి ప్రధాన రహదారిలో అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. ముందుగా పూల మొక్కలు నాటాలని రహదారి వెంట వెళ్లే వారికి అందంగా కనపడతాయన్నారు.పూల మొక్కల వెనుక కొద్దిగా ఎత్తైన మొక్కలు నాటాలని వాటి వెనుక నీడ నిచ్చే ఎత్తుగా పెరిగే మొక్కలు నాటాలన్నారు. అనంతరం పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో మన ఊరు...మన బడి పాఠశాల పనులను పర్యవేక్షించారు. వేగవంతం చేయాలన్నారు. అదే గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. పారిశుధ్యం మెరుగు పరచాలని, నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని మురుగు కాల్వల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రంగాచారి, అటవీ శాఖ అధికారి నాగభూషణం, ఎంపిడిఓ లు, ఎంపీవోలు, పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ జమీర్ అమర్ హై

బుగ్గారం లో క్రొవ్వత్తుల నివాళి



**బుగ్గారం జూలై 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం బస్టాండ్ లో జర్నలిస్ట్ జమీర్ కు ఘనంగా నివాళులర్పించారు. జమీర్ చిత్ర పటానికి క్రొవ్వత్తులు వెలిగించి జర్నలిస్ట్ జమీర్ అమర్ హై, అమర్ హై..., జోహార్ జోహార్... జమీర్ బాయ్ కి జోహార్.... అంటూ నినాధాలు చేశారు. జమీర్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి దిగ్భ్రాంతి ని వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ మండల కన్వీనర్ ఏలేశ్వరం గౌరి శంకర్, గౌరవ అధ్యక్షులు పైడి మారుతి, కో కన్వీనర్ కళ్లెం నగేష్, పల్లెర్ల సురేష్, నక్క చంద్రమౌళి, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి లతో పాటు పుర ప్రముఖులు పొన్నం సత్తయ్య, గంజి జగన్, పెద్దనవేని శంకర్, జక్కుల లింగన్న, సుంకం ప్రశాంత్ కుమ్మరి రాజన్న, ముత్తినేని పోచన్న, సుంకం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన ఇరుగు లక్ష్మి(48) నెల్లుట్ల బ్రిడ్జి క్రింద నడుచుకుంటూ వెళ్ళుచుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి

## విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్ధండి దివాకర్

**రాయికల్ జులై 15 (ప్రజామంటలు):** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల్లోను రాయికల్ పట్టణంలో విద్యుత్తు వినియోగదారులకు విద్యుత్



సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని వారి సేవలు వెలకట్టలేవని అధ్యక్షులు ఎద్ధండి దివాకర్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల్లో నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందించిన విద్యుత్ ఉద్యోగులు బత్తిని లక్ష్మణ్, ఎనుగంటి నారాయణ, రానవేని రాజశేఖర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి రంజీత్, కోశాధికారి కడకుంట్ల నరేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఎల్ సీఐఎఫ్ దాసరి గంగాధర్, మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్, డిసీలు బత్తిని భూమయ్య, కాటిపెల్లి రాంరెడ్డి, క్లబ్ సభ్యులు చౌడారపు లక్ష్మీనారాయణ, వాసం స్వామి, వాసం ప్రసాద్, బొమ్మకంటి నవీన్, నాగభూషణం, ఆడెపు రామ్ ప్రసాద్, మురళి తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణానికి చెందిన ఎన్‌టివి రిపోర్టర్ జమీర్ మృతదేహం వెలికితీత చర్యల్లో పాల్గొన్న రాయికల్ మండలం మైథాపూర్ బేడ బుడగ జంగం కాలనీ యువకులను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

## వర్షాల వల్ల నష్టపోయిన బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన వైస్ ఎంపీపీ

**గొల్లపల్లి జులై 15 (ప్రజామంటలు):** గత ఆరు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయి నిరాశ్రులు అయిన కుటుంబాలకు అండగా నిలిచారు వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్. వర్షాల సమయంలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు తిరుగుతూ పరిస్థితులను సరిదిద్దుతు



ప్రజలకు దైర్యం చెబుతూ అండగా నిలిచారు. వర్షాలు తగ్గిన తర్వాత ఇండ్లు కూలిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబాలను కలిసి వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా తక్షణమే బాధిత కుటుంబాలకు సొంత డబ్బులతో వారికి కావాల్సిన నిత్యావసరాలు అందించి వారికి బరోసా అందించారు. జరిగిన నష్ట వివరాలను మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లి తగిన సహాయం అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. గూడు కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న తమకి సొంత డబ్బులతో నిత్యావసర సరుకులు అందించి తమకు భరోసా ఇచ్చిన వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్ కి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉజ్జయిని బోనాల జాతర ప్రారంభం

**సికింద్రాబాద్ జులై 15 (ప్రజామంటలు):** శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయ రెండు ముఖ ద్వారాలను (ఆర్చీలు) శుక్రవారం పండుగ వాతావరణంలో ప్రారంభించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యక్తి గత నిధులు 58 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన



ముఖ ద్వారాలను మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, పలువురు కార్పొరేషన్ చైర్మన్ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో కలిసి ప్రారంభించారు. ముందుగా ఓల్డ్ రాంగోపాల్ పేట పోలీస్ స్టేషన్ నుండి అమ్మవారి ఆలయానికి వచ్చే రోడ్డు లో నిర్మించిన ఆర్చీని శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన డ్యాన్స్ స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. అక్కడి నుండి పోతురాజుల నృత్యాలు, మహిళలు బోనాలతో, ఇతర వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. అనంతరం బాటా వద్ద నిర్మించిన ఆర్చీ వద్దకు చేరుకొని మరో ఆర్చీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ సతీమణి స్వర్ణ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, రావుల శ్రీధర్ రెడ్డి, గజ్జెల నగేష్, మేడె రాజీవ్ సాగర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్యే లు కాలేరు వెంకటేష్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, దానం నాగేందర్, పలువురు కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు పాల్గొన్నారు.

## ధర్మపురి అరవింద్ పై దాడిని ఖండించిన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

**హన్మకొండ జులై 16 (ప్రజామంటలు):** పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొనే సత్తా లేక చేస్తున్న చర్యలు ఇవి. బిజెపికి వస్తున్న ఆదరణ జీర్ణించుకోలేక దాడులకు దిగడం హేయమైన చర్య. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రజా క్షేత్రంలో మీకు శిక్ష తప్పదు అని ఈటల రాజేందర్ అన్నారు.

## 'సాక్షి ఉండరు..ఫోరెన్సిక్ సాక్ష్యం ఉండదు..' స్టన్నింగ్‌గా 'ఏజెంట్' టీజర్



టాలీవుడ్ యువ హీరో అఖిల్ అక్కినేని నటిస్తోన్న తాజా చిత్రం ఏజెంట్ .యాక్షన్ ఓరియెంటెడ్ బ్యాక్ డ్రాప్‌లో వస్తున్న చిత్రాన్ని ఏకే ఎంటర్ టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. కిక్, రేసు గుర్రం, సైరా వంటి భారీ ప్రాజెక్టులను తెరకెక్కించిన సురేందర్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్నాడు. తాజా మూవీ లవర్స్ కోసం మేకర్స్ టీజర్‌ను లాంఛ్ చేశారు.ఎంతో అపఖ్యాతి మూటగట్టుకున్న, అత్యంత క్రూరమైన దేశభక్తుడు..అనే డైలాగ్స్ ఓ వైపు, మరోవైపు మమ్ముట్టి ఫైరింగ్ సీన్లతో షురూ అయింది టీజర్. మిస్టర్ మహదేవ్ (మమ్ముట్టి రోల్) ఆఫీసర్స్ మీటింగ్‌లో ఏజెంట్‌ను పట్టుకోగలమా..? అని అడుగుతుంటే..అతడు ఎవరి ఊహలకు అందని వ్యక్తి. సాక్షి ఉండరు, ఫోరెన్సిక్ సాక్ష్యం ఉండదు. అతడి డెత్ నోట్ ఇప్పటికే రాయబడద్ది సార్ అంటున్నాడు మమ్ముట్టి. ఇక అఖిల్ సిక్స్ ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా, ఫన్‌గా ఆయుధాలు ఆపరేట్ చేస్తూ యాక్షన్ సీన్లలో అదరగొట్టేస్తున్నాడు.టీజర్ కొత్తగా సాగుతూ యాక్షన్ సినిమాలు ఇష్టపడే వారికి మంచి ట్రీట్ అందించడం ఖాయమని చెబుతోంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీ రోల్ చేస్తున్నాడు. ఇప్పటివరకు కమర్షియల్ యాడ్స్ లో కనిపించిన సాక్షి వైద్య ఈ చిత్రంతో సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతుంది. ఆగస్టు 12న విడుదల కానుంది ఏజెంట్.

'మీటర్' ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్..

## మాస్‌లుక్‌లో కిరణ్ అబ్బవరం




ఫలితం ఎలా ఉన్నా వరుస సినిమాలను సెట్స్ పైకి తీసుకెళు _న్నాడు కిరణ్ అబ్బవరం. 'రాజావారు రాణిగారు', ' కళ్యాణ మండపం' వంటి వరుస హిట్లతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వచ్చి న 'సెబాస్టియన్' కాస్త నిరాశపరిచిన ఇటీవలే వచ్చిన 'సమ్మతమే' మంచి విజయం సాధించింది. ప్రస్తుతం ఈయన చేతిలో అరడజను సినిమాలున్నాయి. అందులో 'మీటర్' ఒకటి. రమేష్ కాదూరి దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. శుక్రవారం కిరణ్ అబ్బవరం బర్త్‌డే సందర్భంగా 'మీటర్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. లేటెస్ట్‌గా విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో కిరణ్ మాస్ లుక్‌లో ఉన్నాడు. చిత్రంలో వచ్చే డ్యాన్స్ స్టిల్‌లా పోస్టర్ ఉంది. ఈ సినిమాలో కిరణ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నట్లు టాక్. అతుల్య రవి ఈ చిత్రంతో తెలుగులో హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తుంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీస్ సమర్పణలో క్లాప్ ఎంటర్టైనమెంట్స్ బ్యానర్‌పై చిరంజీవి, హేమలత నిర్మిస్తున్నారు. సూర్య ఈ చిత్రానికి కథ అందిస్తున్నాడు. సాయి కార్తిక్ స్వరాలని సమకూరుస్తున్నాడు. ప్రస్తుతం కిరణ్ 'నేను మీకు బాగా కావాల్సినవాడిని', 'రూల్స్ రంజన్', 'వినరో భాగ్యము విష్ణుకథ' షూటింగ్‌లను ఏకకాలంలో జరుపుతున్నాడు.

## తలైవా ఆశీస్సులు తీసుకున్న లారెన్స్.. స్పెషల్ ఏంటంటే..!



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ అంటే అభిమానులెంతమంది ఉన్నారో చెప్పడం కష్టమే. తలైవా అభిమానుల జాబితాలో టాప్‌లో ఉంటాడు రాఘవా లారెన్స్ . ఈ హీరో కమ్ కొరియోగ్రాఫర్ తాజాగా రజినీకాంత్ ఆశీస్సులు తీసుకున్నాడు. ఇంతకీ స్పెషల్ ఏంటీ అనుకుంటున్నారా..? రజినీకాంత్ , పి వాసు కాంబినేషన్‌లో వచ్చిన చంద్రముఖి బాక్సాఫీస్ ను ఏ రేంజ్‌లో షేక్ చేసిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మళ్లీ దశాబ్దమున్నర కాలం తర్వాత సీక్వెల్ చంద్రముఖి 2 రాబోతుంది. ఇందులో రాఘవా లారెన్స్ లీడ్ రోల్ చేస్తున్నాడు. ఇవాళ చంద్రముఖి 2 షూటింగ్ మైసూర్‌లో షురూ కాబోతుంది. ఈ సందర్భంగా తలైవా ఇంటికెళ్లిన లారెన్స్ ఆయన ఆశీస్సులు తీసుకున్నాడు. ఈ విషయాన్ని ట్విటర్ ద్వారా షేర్ చేస్తూ..సినిమా మొదలవుతున్న సందర్భంగా నా గురువు తలైవా ఆశీస్సులు తీసుకున్నా. మీ దీవెనలు కూడా కావాలి..అని ట్వీట్ చేశాడు లారెన్స్. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తొలి పార్టును డైరెక్ట్ చేసిన పి వాసు చంద్రముఖి 2 )కు కూడా డైరెక్ట్ చేస్తున్నాడు. ఇప్పటికే రిలీజైన సీక్వెల్ లుక్స్ క్యూరియాసిటీ పెంచేలా ఉన్నాయి. లెజెండరీ కమెడియన్ వడివేలు కీ రోల్ చేస్తున్నాడు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా..తోట తరణి ఆర్ట్ డైరెక్టర్. త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుందని తెలుస్తోండగా..దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## ఇండస్ట్రీలో విషాదం.. ప్రముఖ నటుడు, దర్శకుడు పోతెన్ మృతి

ప్రముఖ మలయాళ నటుడు, దర్శకుడు ప్రతాప్ పోతెన్(70) కన్నుమూశాడు. శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో చెన్నైలోని తన నివాసంలో పోతెన్ తుది శ్వాస విడిచాడు. ఈయన మరణం పట్ల దక్షిణాది సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుంది. ఈయన మలయళంతో పాటు తమిళ, తెలుగు, హిందీ భాషల్లో కలిపి ఇప్పటివరకు 100కు పైగా సినిమాల్లో నటించాడు. కేవలం నటుడుగానే కాకుండా దర్శకుడుగా, నిర్మాతగా, స్క్రిప్ట్ రైటర్‌గా పలు విభాగాల్లో పనిచేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పోతెన్ మొదట ముంబైలోని ప్రముఖ యాడ్ ఏజెన్సీలో కాపీ రైటర్ పనిచేశాడు. ఈ తరువాత 'ఆరవం' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు. రెండవ సినిమా 'తకరా'తో బెస్ట్ యాక్టర్‌గా ఫిలిం ఫేర్ అందుకున్నాడు. 'ఆరోహణం', 'పన్నీర్ పుష్పంగళ్', 'తన్మాత్ర', '22 ఫీమేల్ కొట్టయమ్', 'బెంగళూర్ డేస్' వంటి సినిమాలతో మలయాళంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. తెలుగులో 'ఆకలిరాజ్యం', 'కాంచనగంగ', 'మరో చరిత్ర', 'వీడెవడు' వంటి సినిమాల్లో నటించాడు. తమిళంలో 'జీవా', 'వెట్రీ విజా', 'సీవలపెరి పండీ', 'లక్కీ' మ్యాన్ వంటి సినిమాల్లో నటించాడు. చివరగా ఈయన 'సీ.బి15 :ది బ్రెయిన్' సినిమాలో నటించాడు. ప్రస్తుతం ఈయన



నటించిన రెండు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఒకటి షూటింగ్ దశలో ఉంది.ప్రముఖ సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్‌ని 1985లో పెళ్ళి చేసుకున్నాడు. ఏడాదిలోనే వీరిద్దరు విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత నాలుగేళ్ళకు అమల సత్యనాథ్‌ను పెళ్ళి చేసుకున్నాడు. 22 సంవత్సరాల తర్వాత 2012లో వీరిద్దరు విడిపోయారు. దర్శకుడిగా పోతెన్ మొదటి చిత్రం 'మీండుమ్ ఒరు కాతల్ కథై' సినిమాను రాధికాయే నిర్మించింది. ఇక రెండవ సినిమాకే దర్శకుడిగా పోతెన్ ఫిలిం ఫేర్‌ను అందుకున్నాడు. ఇప్పటివరకు ఈయన 12 సినిమాలకు దర్శకత్వం వహించాడు.

## జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం నాణ్యత లోపం

### కాంట్రాక్టర్ పై చర్య బ్లాక్ లిస్టులో పెట్టాలి డిమాండ్

**జనగామ జూలై 15 (ప్రజామంటలు):** పోరాడి సాధించుకున్న జనగామ జిల్లా పరిపాలన కోసం ఏసి రెడ్డి నగర్ కాలనీవాసుల త్యాగాల పునాదుల



మీద జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన నూతన భవనం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల తప్పిదాల వలన నూతన కలెక్టర్ కార్యాలయం కొన్ని బ్లాకులలో వాటర్ లీకై కురవడం పై శుక్రవారం సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా జనగామ పలువురు నాయకులు మాట్లాడుతూ.... ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎవరు కూడా నాణ్యత లోపాలతో నిర్మించడానికి భయపడుతారని అన్నారు. కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఈ విషయము రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునిపొయి హైకోర్టులో ప్రజల తరఫున కేసు వేస్తామని హెచ్చరించారు. పంచాయితీ రాజ్ శాఖలో కురుస్తుంది, సివిల్ సప్లై విద్యాశాఖ అండర్ గ్రౌండ్ పార్కింగ్ బేస్ పిల్లర్స్ ద్వారా పైన స్లాబ్ బిచ్చులు బిచ్చులుగా లేచి పోతుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుల రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, నాయకులు బొడ్డు కర్ణాకర్, బాల్నె వెంకట మల్లయ్య, దూసరి నాగరాజు, కళ్యాణం లింగం, తూడి దేవదానం, గంగరబోయిన మల్లేష్, రాజ్, రాపోలు సమ్మయ్య, శివరాత్రి దుర్గయ్య, తాటిపాముల రాఘవేంద్ర పాల్గొన్నారు.

## గాంధీ ఆస్పత్రి భవనం పైనుండి దూకి పేషెంట్ ఆత్మహత్య

**సికింద్రాబాద్ జూలై 15 (ప్రజామంటలు):** గాంధీ ఆస్పత్రి భవనం



పైనుంచి కిందికి దూకి రోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం సృష్టించింది. చిలకలగూడ సీఐ నరేష్, ఆస్పత్రి అధికారులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం... నాగర్ కర్నూలు జిల్లా మద్దెమడుగుకు చెందిన లోకావత్ ధర్మసింగ్ (41) వృత్తి రీత్య వ్యవసాయ రైతు. మద్యానికి బానిస కావడంతో కాలేయ సంబంధ వ్యాధులతో పాటు మానసిక రుగ్మతలకు గురయ్యాడు. స్థానిక వైద్యుల సూచన మేరకు ఈనెల 11వ తేదిన గాంధీ ఆస్పత్రిలో చేరాడు. ఆస్పత్రి ప్రధాన భవనం మూడవ అంతస్థులోని లీవర్ వార్డులో చికిత్స పొందుతున్నాడు. 15వ తేది వేకువ జామున నాల్గవ అంతస్థులోని మహిళల బాత్‌రూం వద్దకు చేరుకుని అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు రోగులు, రోగి సహాయకులకు అసౌకర్యం కలిగించాడు. బాత్‌రూం కిటికి ద్వారా ప్రక్కనే ఉన్న పిట్టగోడ పైకి చేరుకున్నాడు. సమాచారం అందుకున్న అవుట్‌పోస్ట్ పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పిట్టగోడపై నుంచి లోపలకు రమ్మని మాట్లాడుతుండగా ధర్మసింగ్ హఠాత్తుగా కిందికి దూకాడు. నాల్గవ అంతస్థుపైనుంచి కిందిపడడంతో తల, ఇతర శరీరభాగాలకు తీవ్ర రక్తపుగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మద్యం తాగేందుకు డబ్బులు కావాలని తరుచు గొడవ పడుతుంటేవాడని, మతిస్థిమితం కొల్పోయి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని సీఐ నరేష్ తెలిపారు. గాంధీ మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## రాష్ట్రంలోని అన్ని దవాఖానాల్లో గాంధీ తరహా కంప్యూటరైజ్డ్ విధానం

**సికింద్రాబాద్ జులై 15 (ప్రజామంటలు):** గాంధీ దవాఖానలో పేషంట్లకు అందించే వైద్య సేవలు, వారి సమగ్ర సమాచార రిజిస్ట్రేషన్ విధానాన్ని కంప్యూరైజ్డ్ చేయడం బాగుందని రాష్ట్ర, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి అన్నారు. శుక్రవారం ఆమె ఆకస్మికంగా గాంధీ దవాఖానను సందర్శించి, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన



సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ (సి%--%డాక్) సాఫ్ట్వేర్ వాడుతున్న విధానాలు, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టమ్ (హెచ్ఎమ్ఎస్) సాఫ్ట్ వేర్ పనిచేస్తున్న విధానం, దానివలన కలిగే ఉపయోగాల గురించి ఆమె సూపరింటెండెంట్ డా. రాజారావును అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున 1500 మంది బయట పేషంట్లు గాంధీకి వస్తుంటారని, అలాగే 1200 మంది పేషంట్లు దవాఖానలో చికిత్స పొందుతుంటారని, ఓపీ చిట్టీలు ఇవ్వడం, అడ్మిషన్స్, పురుషులు, స్త్రీలు, వయస్సు, ఎలాంటి అనారోగ్య సమస్యతో వచ్చారు, ఏ డాక్టర్ ను సంప్రదిస్తున్నారు. లాంటి సమగ్ర వివరాలు అందులో ఎప్పటికప్పుడు నమోదు అవుతుంటాయని, డా. రాజారావు శ్వేతా మహంతికి వివరించారు. 2017 నుంచి తమ గాంధీలో ఈ సాఫ్ట్ వేర్ ను వాడుతు న్నామని, తమ వద్ద సెంట్రలైజ్డ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఉన్నదని, అక్కడి రిపోర్టులు, పరీక్షల ఫలితాలను కూడ హెచ్ఎంఎస్ కు అనుసంధానం చేస్తే మరింత వేగవంతమైన సేవలను పేషంట్లకు అందించ గలుగుతామని రాజారావు వివరించారు. ఈ సందర్భంగా శ్వేతా మహంతి మాట్లాడుతూ.... డయగ్నోస్టిక్ ఫలితాలను హెచ్ఎంఎస్ కు అనుసంధానం చేసే విషయాన్ని ఎన్ఐసీ అధికారులతో మాట్లాడుతానని హామి నిచ్చారు. సాఫ్ట్ వేర్ లో ఏదేని సమస్యలు ఉంటే తనకు చెప్పాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. జయకృష్ణ, అడ్మినిస్ట్రేషన్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com